## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

- ఎంఎల్‌ఏ కూనంనేని



2 లో

www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శుక్రవారం | 24 | ఏప్రిల్ | 2026
పేజీలు : 8

# రెండో రోజు కొనసాగిన సమ్మె

-ఖమ్మం రీజియన్‌లో కదలని బస్సులు
-కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించండి
-సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం





**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఆర్టిసి కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె గురువారం రెండవ రోజు కొనసాగింది. కార్మికుల సమ్మెతో రెండవ రోజు ఖమ్మం రీజియన్ పరిధిలోని ఏడు డిపోలలో బస్సులు కదలలేదు. అన్ని ప్రధాన యూనియన్లు సమ్మెలో పాల్గొన్నాయి. ఖమ్మం రీజియన్ పరిధిలోని ఖమ్మం, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం, భద్రాచలం, మణుగూరు, ఇల్లందు డిపోల వద్దకు కార్మికులు, కమ్యూనిస్టు పార్టీ, ప్రజా సంఘాల నాయకులు డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. పోలీసులు కార్మికుల ఆందోళనను అడ్డుకున్నారు. ప్రభుత్వం బస్సులు నడిపేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినప్పటికీ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఖమ్మం బస్ డిపో వద్ద జేఏసి ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెలో వివిధ సంఘలతో పాటు సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పాల్గొని ఆందోళనలకు మద్దతునిచ్చారు. ఈ సందర్భంగా బాగం హేమంతరావు మాట్లాడుతూ.. 2019లో జరిగిన సమ్మె నాటి డిమాండ్లనే ఇప్పు డు ప్రభుత్వం ముందు కార్మికులు ఉంచిన ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేకపోవడం శోచనీయమన్నారు. గత ప్రభుత్వంలో ఆర్టిసిని విలీనం చేసినప్పటికీ ఉద్యోగులను, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించ లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంతో పాటు ఆర్టిసిని

మిగతా 2లో..

## భూములను గుంజుకుంటున్న
# నేటి పాలకులు





**ప్రజాపక్షం/కొత్తగూడెం :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా తెలంగాణాలో, ప్రభుత్వాల ద్వారా కేరళ, బెంగాల్, త్రిపుర రాష్ట్రాల్లో కమ్యూనిస్టులు పేదలకు లక్షలాది ఎకరాలను పంచితే నేటి పాలకులు రైతుల నుంచి భూములు గుంజుకుంటున్నారని ఆలిండియా కిసాన్ సభ అధ్యక్షులు అశోక్ దావెల్ ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని

మిగతా 2లో..

- రాంజీ చట్టం బోగస్
- ట్రేడ్ ఒప్పందాలు ప్రమాదకరం
- భూ సంస్కరణలు జరగాల్సిందే..
- అఖిల భారతకిసాన్ జాతీయ అధ్యక్షులు అశోక్ దావెల్

## విద్యా వైద్యం, గ్రామీణాభివృద్ధికి పెద్దపీట




- ప్రతీ విద్యార్థి ఉన్నతస్థాయికి చేరేలా సదుపాయాలు
- మంత్రి పొంగులేటి

**ప్రజాపక్షం/మణుగూరు :** ప్రభుత్వం విద్యావైద్యం, గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని లంక మల్లారంలో గురువారం మంత్రి బిటి రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. టిటిఆర్‌జేసి బాలికల డార్మెటరీ హాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పినపాక, భద్రాచలం ఎంఎల్ఏలు పాయం వెంకటేశ్వర్లు, డా.తెల్లం వెంకట్రావు, కలెక్టర్ అంకిత్, ఎస్‌పి రోహిత్ రాజ్, ఐటిడిఏ పిఓ రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాళ్ శ్రేష్ఠ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా రూ.1 కోటి అంచనా వ్యయంతో ప్రధాన బిటి రహదారి నుండి పాఠశాల వరకు అప్రోచ్ బిటి రహదారి నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

మిగతా 2లో..

# రెండో రోజు కొనసాగిన సమ్మె

(మొదటిపేజీ తరువాయి)
పరిరక్షిస్తామని, వేతన బకాయిలను చెల్లిస్తామని, ఇతర సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు తాత్సర్యం చేస్తుందని ప్రశ్నించారు. ఆర్టిసిలో యూనియన్లను పునరుద్దరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చిందని ఇప్పుడు ఆ హామీని ఎందుకు విస్మరించిందన్నారు. సమస్యల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంతో కార్మికులు మనో వేదనకు గురై ఆత్మహత్యాయత్నాలకు ప్రయత్నిస్తున్నారని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. వెంటనే ప్రభుత్వం కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని డిమాండ్ చేశారు. ఏఐటియుసి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాదె లక్ష్మి నారాయణ,తోట రామాంజనేయులు, బికెఎంయు జిల్లా అధ్యక్షులు తాటి వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు పేరబోయిన మోహన్‌రావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మా విష్ణువర్ధన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రావణ్ సమ్మెలో పాల్గొని మద్దతునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసి చైర్మన్ పిల్లి రమేష్, కన్వీనర్లు వివిఎస్‌రెడ్డి, ఎన్. నాగయ్య, ఎల్ఆర్‌కె రావు, ఎంఆర్ నాథ్, పిట్టల సుధాకర్, బేతంపూడి బుచ్చిబాబు, అనిత, రామలక్ష్మి , సుజాత, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు మాధవరావు, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి : దండి**

ఆర్టిసి కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలతో కార్మికులు మనో వేదనకు గురై ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నిస్తున్నారని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ డిమాండ్ చేశారు. ఆర్టిసి జేఏసి ఆధ్వర్యంలో గురువారం కార్మికుల ప్రాణాలు కాపాడాలని, కార్మిక సంఘాలను చర్చలకు పిలవాలని కోరుతూ ఖమ్మం బస్‌డిపో వద్ద నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ ఆర్టిసి కార్మికుల సమ్మె పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి సరైంది కాదన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్టిసి కార్మికులు తమ డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె చేశారని ఇప్పుడు అవే సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తున్నారని అప్పుడు మద్దతునిచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఎందుకు పరిష్కరించడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పరిష్కరించమని కార్మికులు అడుగుతున్న ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వ వైఖరితో కార్మికులు మనో వేదనకు గురవుతున్నారన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో ఓ కార్మికుడు ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించాడని వాపోయాడు. ఆర్టిసి కార్మికుల ఆత్మహత్యలు చేసుకుంటే ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. వెంటనే ఆర్టిసి కార్మిక సంఘాలను చర్చలకు పిలిచి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామయ్య, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, ఇఫ్టు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్ సుబాని, వెంకటరెడ్డి, ఏఐటియుసి జిల్లా నాయకులు ఎస్‌కె చాంద్‌పాషా, జేఏసి చైర్మన్ పిల్లి రమేష్, కన్వీనర్లు వివిఎస్‌రెడ్డి, ఎన్. నాగయ్య, ఎల్ఆర్‌కె రావు, ఎంఆర్ నాథ్, పిట్టల సుధాకర్, బేతంపూడి బుచ్చిబాబు, అనిత, రామలక్ష్మి , సుజాత, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు మాధవరావు, రోశయ్య, సిపిఐ(ఎంఎల్) ఎన్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పి. మోహన్‌రావు, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# భూములను గుంజుకుంటున్న నేటి పాలకులు

(మొదటిపేజీ తరువాయి)
బిజెప ప్రభుత్వం నరేగా చట్టాన్ని రద్దు చేయడం దుర్మార్గం అన్నారు. దాని స్థానంలో తీసుకొచ్చి రామ్ బోగస్ అని విమర్శించారు. బిజెపి విధానాలు దేశానికి అత్యంత ప్రమాద కరంగా ఉన్నాయని, దానిని ఎదుర్కొనేందుకు ఐక్యంగాసంఘటనా పోరాటాలు చేయాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సామినేని రామారావు నగర్‌లో గురువారం ప్రారంభమైన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడో మహాసభ సందర్భంగా రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమినేని రామారావు, కాసాని ఐలయ్యకునివాళ్లర్పించిన అనంతరం సభలో దావే మాట్లాడుతూ ఈ జిల్లా ఆదివాసీల ఇలాఖా అని, పోడు భూముల హక్కుల కోసంపోరాడిన నేలన్నారు. వేలాది మంది సింగరేణి కార్మికులకు అడ్డ అన్నారు. సింగరేణి సంస్థలో ఉద్యోగుల సంఖ్యక్రమంగా పడిపోవడం బాధాకరం అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాల కారణంగా సంస్థమనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. బొగ్గు గనులు వేలం వేసి సింగరేణి పాడుకుని దక్కించుకోవలని అనడం దుర్మార్గం అన్నారు. సింగరేణి సంస్థకు బొగ్గు గనులు కేటాయించాలని కోరారు. సంస్థకు బకాయి ఉన్న రూ. 50వేల కోట్లను వెంటనే చెల్లించాలన్నారు. కేంద్రప్రభుత్వం ప్రకటించిన పంటలమద్దతు ధర బూటకం అని, ఈరాష్ట్రంలో మొక్కజొన్న మద్దతు ధర రూ.750 ఇవ్వడం సరైంది కాదన్నారు. వరికి తెలంగాణాలో 2370 ఉండగా, పచ్చి వడ్లను క్వింటా రూ.1300 లకు మాత్రమే కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో రైతులందరికీ రుణ మాఫీ చేస్తే ఆత్మహత్యలు తగ్గించవచ్చని తెలిపారు. వ్యవసాయాన్ని అదానీ, అంబానీ లాంటి కార్పోరేట్లకుకట్టబెట్టేందుకు మూడు నల్ల చట్టాలని మోడి సర్కారు తేవాలని చూస్తే ఢిల్లీ రైతాంగం పోరాటం ద్వారా తిప్పికొట్టిన విషయాని గుర్తు చేశారు. భారత్, అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం దేశానికే ప్రమాదకరమని, విత్తనరంగాన్ని కార్పోరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు కేంద్రం సీడ్ బిల్లును ముందుకు తెచ్చిందన్నారు. దగాకోరు విధానాలు అనుసరిస్తున్న పాలకులను వ్యతిరేకంగా అందర్నీ కలుపుకుని పోరాటాలుచేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ఏఐకేఎస్ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్ మాట్లాడుతూ నల్లచట్టాలకు వ్యతిరేకంగా ఎర్రజెండాలు బలమైన పోరాటాలు చేయాలన్నారు. మోడిఆర్థిక సంస్కరణల కారణంగా రైతాంగం సంక్షోభంలో కూరుకుపోతోందని, తెలంగాణాలో నవంబర్ నెల్లో ఏఐకేఎస్ జాతీయ మహాసభలు ఉంటాయని ప్రకటించారు. ఈ సభలో మజీ ఎంపి తమ్మినేని వీరభద్రం, సిఐటియా జాతీయ కోశాధికారి ఎం సాయిబాబు, ఏఐకేఎస్ నాయకులు వెంకట్‌తో పాటు టి సాగర్, సారంపల్లి మల్లారెడ్డి, అరిబండి ప్రసాద్, జంగారెడ్డి, మాజీ ఎంఎల్ఎ జూలుకంటి రంగారెడ్డి, నంద్యాల నర్సింహారెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ కుర్చీలతో ప్రజల ఇబ్బందులు..!




**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు లోని మండల పరిషత్ కార్యాలయంలో కుర్చీలన్నీ ఖాళీగా ఉండటంతో సేవలు భారం కావడం వల్ల ప్రజలకు అందిస్తున్న సేవలు ఆలస్యం కావడంతో ఇబ్బందులు పడుతున్నట్లు ప్రజలు తెలుపుతున్నారు. కల్లూరులోని ఎంపీడీవో కార్యాలయంలో గత సంవత్సరం నుంచి యూ డి సి , ఎల్ డి సి, ఎంపీ ఓ ప్రధాన కుర్చీలన్నీ ఖాళీగా ఉండటంతో వారు అందిస్తున్న సేవలు వేరే సిబ్బందిపై పడటం వలన వేరే సిబ్బంది కి భారం వలన ప్రజలకు అందించాల్సిన సేవలు ఆలస్యం కావడం వలన అందాల్సిన సేవలు కూడా ఆలస్యంగా రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొంటున్నారు. పరిపాలన మరియు వేతన బిల్లులు జనరల్ బాడీ మినిట్స్ తదితర పనులు, ఎల్ డి సి కొత్త పింఛన్లు, పాత పింఛన్లు సంక్షేమ పథకాలు అమలు తదితర అంశాలు అదేవిధంగా మండల పంచాయతీ అధికారి డిప్యూటేషన్ పై సంవత్సరం పైగా తల్లాడలో విధులు నిర్వహిస్తుండటంతో ఆ సేవలో వేరే వారు నిర్వహిస్తున్నందువలన సేవా కార్యక్రమాలు ఆలస్యం అవుతున్నట్లు ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ కుర్చీలన్నీ గత సంవత్సరం రోజులుగా ఖాళీగా ఉండటంతో సేవాభారం ఆలస్యంగా ఉంటున్నది. ఇన్చార్జులతో అదనపు భారం పడి నిర్వహణ ఆలస్యంగా సేవలు నడుస్తున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. కార్యాలయంలో ఖాళీ కుర్చీలతో సేవలు అందించాల్సిన అదనపు సిబ్బంది అష్ట కష్టాలు పడాల్సి వస్తుంది. గత సంవత్సరం నుంచి ఈ కుర్చీలన్నీ ఖాళీగా ఉండటం వలన అటు ప్రజలు మరోవైపు కార్యాలయం సిబ్బంది మోయలేని భారం నిర్వహణ భారం కష్టంగా మారిందని వాపోతున్నారు .ఇకనైనా ఉన్నదా అధికారులు ఆలోచించి పర్యవేక్షించి ఖాళీ కుర్చీలను నింపి ఇబ్బందులను తీర్చాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవోను వివరణ కోరగా ఖాళీ కుర్చీలు విషయమై ఉన్నతాధికారులకు సమాచారం అందించామని ఎంపీడీవో పేర్కొన్నారు.

**సేవలు ఆలస్యం, భారమైన సేవలు**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు

# త్వరితగతిన పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/కొత్తగూడెం :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం కొత్తగూడెం ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో గృహనిర్మాణశాఖ, మండల, గ్రామస్థాయి అధికారులు, మున్సిపల్ కార్పోరేషన్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ వివిధ దఫాలుగా లబ్దిదారులు ఖాతాల్లో జమ కావాల్సిన బిల్లులు జమ కావడం లేని, వెంటనే సరిచేయాలన్నారు. స్థానిక పరిధిలో సమస్యలు ఇక్కడే పరిష్కరించుకోవాలని, రాష్ట్రస్థాయిలో పెండింగ్ సమస్యలు తక్షణమే ఉన్నతాధికారులకు నివేదించి పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. బిల్లుల విషయంలో పేద లబ్దిదారులను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా నిజమైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో సిపిఐ జిల్లాకార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్, హౌసింగ్ పిడి రవీంద్రనాద్, కమీషనర్ సుజాత, ఎంపిడిఓలు, తహశిల్దార్లు, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

# విద్యా వైద్యం, గ్రామీణాభివృద్ధికి పెద్దపీట

(మొదటిపేజీ తరువాయి)
ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఇటీవలే రూ. 2.70 లక్షలతో బాలికల వసతి గృహాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ విద్యాలయాలను అభివృద్ధి చేస్తామని చెప్పారు. నాణ్యమైన భోజనాన్ని వసతిగృహాల్లో అందిస్తున్నామని, పోషకాహారంతో కూడిన మెనూ అమలు చేస్తున్నామని చెప్పారు.వైద్య రంగంలో కూడా పేదవారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూనెం రమేష్, పాఠశాల ప్రిన్సిపల్ రాణి, ప్రజాప్రతినిధులు,విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులను పరిశీలించిన డిఆర్‌డిఓ పిడి



**ప్రజాపక్షం/ బోనకల్ :** బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామంలో ఉపాధి హామీ పనులను డిఆర్‌డిఓ పిడి కె.శ్రీరామ్ గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా కూలీలతో మాట్లాడి ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. పని ప్రదేశాల్లో టెంట్ వేయాలని ఆదేశించారు. కూలీలు తమకు వేతనాలు పడటం లేదని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. కూలీల సంఖ్య పెంచాలని పంచాయతీ కార్యదర్శి సైదులు, ఫీల్డ్ అసిస్టెంట్ మున్నిని ఆదేశించారు.అనంతరం గ్రామంలోని బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించారు. నర్సరీ నిర్వహణ చాలా బాగుందని, మొక్కల పెంపకంలో అన్ని నర్సీలకు ఈ నర్సరీ ఆదర్శంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మనసేవకున్ని శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ సీతయ్య, ఎంపిడిఓ రమాదేవి, టెక్నికల్ అసిస్టెంట్ సురేష్, ఎపిఓ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్‌ను సందర్శించిన సీపీ



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** టీజీఎస్ ఆర్టీసీ ఉద్యోగుల సమ్మె నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా కేంద్రంలోని కొత్త, పాత బస్టాండ్‌ల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గురువారం బైపాస్ రోడ్డులోని కొత్త బస్టాండ్‌ను పోలీసు కమిషనర్ సునీల్‌దత్, టౌన్ ఏసీపీ ఎస్‌వి రమణమూర్తితో కలిసి సందర్శించారు. స్థానిక పరిస్థితులపై ఆర్టీసీ అధికారులను అడిగితెలుసుకున్నారు. బందోబస్తులో ఉన్న పోలీసులు, అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రైవేటు డ్రైవర్లు ఆందోళనచెందవలసిన అవసరం లేదని, పూర్తి స్థాయిలో పోలీసు రక్షణ ఉంటుందని వారికి భరోసానిచ్చారు. ప్రభుత్వ రవాణ వ్యవస్థకు, ఆస్తులకు నష్టం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు అందుబాటులో ఉన్న బస్సు సర్వీసులు వినియోగించుకుని ప్రయాణాలు సాగించాలన్నారు. ఆయన వెంట టౌన్ ఏసీపీతో పాటు టూటౌన్ సిఐ బాలకృష్ణ ఉన్నారు.

# చర్చీ కాంపౌడ్ వంతెనపై ట్రాఫిక్ ఆంక్షలు

**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం:** నగరంలోని చర్చికాంపౌండ్ వద్ద ఉన్న వంతెనకు మరమ్మతు నిర్వహిస్తున్న నేపథ్యంలో దానిపై రాకపోకలకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం ఐదు గంటల వరకూ స్థానిక బైపాస్ ఎన్టీఆర్ సర్కిల్ ట్రాఫిక్ సిగ్నల్స్ మినహా రద్దీ తక్కువగా ఉండే అన్నిచోట్ల నిలిపివేస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం నుంచి యధావిధిగా పనిచేస్తాయన్నారు. ట్రాఫిక్ పోలీసుల మాత్రం అక్కడే అందుబాటులో ఉంటారని తెలిపారు.

# ప్రతి గురువారం ప్రజాదర్బార్

**-పార్టీ బలోపేతానికి కృషి చేయాలి**
**-కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో ప్రతి గురువారం ప్రజా దర్బార్ నిర్వహిస్తామని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. గురువారం సంజీవరెడ్డి భవన్‌లో జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కమిటీ మొట్టమొదటి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ఖమ్మం నగర మాజీ అధ్యక్షులు మహ్మద్ జావిద్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ముజాహీద్ హుస్సేన్ సతీమణి గౌసియా హుస్సేన్, మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్‌రావు ల మృతిపట్ల కమిటీ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ప్రతి గురువారం కాంగ్రెస్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో చేపడుతున్న అభివృద్ధి, వివిధ సంక్షేమ పథకాల గురించి ప్రతి గ్రామంలో ప్రతి గడపకు చేరవేయాలని నాయకులకు సూచించారు. కమిటీ సభ్యులంతా క్రమశిక్షణతో జిల్లా పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. నామ మాత్రపు కమిటీగా కాకుండా పనిచేసే కమిటీగా ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. అన్ని మండలాల్లో మండల అధ్యక్షులతో కలిసి బూత్ లెవల్ ఏజెంట్ల నియామకం, ఇతర కమిటీల ఏర్పాటు చేపట్టనున్నట్లు తెలిపారు. రాబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. గత ప్రభుత్వంలో ఆర్టిసి కార్మికులు చేసిన సమ్మెకు కాంగ్రెస్ పార్టీ మద్ధతునిచ్చిందని కార్మిక సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూల ధృక్పథంతో ఉందని ఉద్యోగుల సంక్షేమం, ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఆర్టిసి సంస్థ నిర్వీర్యమయ్యే పరిస్థితి నుంచి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, ఇతర సహచర మంత్రులతో సంస్థను లాభాల బాటలోకి తీసుకువచ్చారన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తూ ఆర్టిసికి చెల్లిస్తుందన్నారు. ప్రభుత్వం ఆర్టిసి కార్మికుల సమస్యలను పరిష్కరిస్తుందని కార్మికులు సమ్మెపై పునరాలోచన చేయాలని తెలిపారు. శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పండుగల దినోత్సవంగా జీవో జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తుములూరి లక్ష్మి నర్సింహారావు, మలీదు హైమావతి, వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, కాపా సుధాకర్, కళ్లేం వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శులు కిలారు అనిల్‌కుమార్, సయ్యద్ ముజాహీద్ హుస్సేన్, కంచర్ల వెంకటనర్సయ్య, రామసహాయం హరితారెడ్డి, పులిబండ్ల చిట్టిబాబు, దొడ్డ పుల్లయ్య, కలవకుంట్ల గోపాలరావు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# రెండో రోజు కొనసాగిన ఆర్‌టిసి కార్మికుల సమ్మె

**-ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే సండ్ర ధ్వజం**
**-విలీన హామీకి 30 నెలలు.. అమలు ఎప్పుడు...?**
**-సీసీఎస్, పీఎఫ్ డబ్బులు వాడుకుని కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారని విమర్శ**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** టీజీ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని హామీ ఇచ్చి 30 నెలలు గడిచినా అమలు చేయకుండా కార్మికులను మోసం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రభుత్వంపై తీవ్రంగా ధ్వజమెత్తారు. కార్మికుల సమ్మె రెండో రోజుకు చేరుకున్న సందర్భంగా బుధవారం ఆయన సత్తుపల్లిలో సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఉద్యోగులుగా గుర్తించారని, తెలంగాణలో మాత్రం హామీలు నీటిమూటలుగా మిగిలాయని సండ్ర విమర్శించారు. గవర్నర్ ఆమోదం పొందిన విలీన ప్రక్రియకు తేదీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. 2021, 2025 వేతన సవరణలు పెండింగ్‌లో ఉన్నాయని, కనీసం 30% తగ్గకుండా జీతభత్యాలు సవరించాలని లేదా ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు పెంచాలని కోరారు. వెల్ఫేర్ కమిటీలను రద్దు చేసి యూనియన్లను యధావిధిగా అనుమతించాలని అన్నారు. మహాలక్ష్మి పథకంతో ప్రయాణికుల రద్దీ పెరిగినా బస్సుల సంఖ్య పెంచలేదని, కొత్త నియామకాలు చేపట్టలేదని ఆరోపించారు. దీంతో కార్మికులపై పనిభారం పెరిగిందన్నారు. ఆర్టీసీకి రావాల్సిన మహాలక్ష్మి టికెట్ డబ్బులు, బస్సు పాస్ రాయితీల సొమ్ము నెలకు 400 కోట్లు ప్రభుత్వం బకాయి పడిందని, సీసీఎస్, పీఎఫ్ డబ్బులు వాడుకుని తిరిగి చెల్లించకుండా కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్థిక మంత్రి చాంబర్ వద్ద పోలీసులను పెట్టి రిటైర్డ్ ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్నారని, ఐఏఎస్ అధికారుల కమిటీ తాత్సారం చేసి సమయం అడగడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. 40 రోజుల నుంచి కార్మికులు మొత్తుకుంటున్నా వినకుండా కావాలనే ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. డ్రైవింగ్ రాని వారికి బస్సులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇందిరమ్మ రాజ్యంలో టెంట్లు పీకడం, మహిళలను అరెస్టు చేయడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. రవాణా శాఖ మంత్రి తక్షణమే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని సండ్ర డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ,పుర మాజీ చైర్మన్ కూసంపూడి మహేష్, మల్లూరి అంకమరాజు, చాంద్ పాషా, వల్లభనేని పవన్,అమరవరపు కృష్ణారావు,ఏఐటియుసి నాయకులు నిమ్మటూరి రామకృష్ణ, తడికిమళ్ళ యోబు, ఆర్టీసీ కార్మికులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

# యశోదలో గొంతు క్యాన్సర్‌కు అరుదైన చికిత్స

**-వైద్యులు ప్రదీప్ కారుమంచి**




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :**హైదరాబాద్ సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో గొంతు క్యాన్సర్‌కు అరుదైన రేడియేషన్ థెరపీ చికిత్స అందిస్తున్నట్లు ప్రముఖ వైద్యులు ప్రదీప్ కారుమంచి తెలిపారు. గురువారం ఖమ్మం యశోద మెడికల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైద్యులు ప్రదీప్ కారుమంచి మాట్లాడుతూ ఖమ్మం ప్రాంతానికి చెందిన 86 ఏళ్ల వృద్ధురాలు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, గొంతు నొప్పితో బాధపడుతూ సోమాజిగూడ యశోద ఆసుపత్రిని సంప్రదించారని ఆయన తెలిపారు. ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆమె గొంతులో ఓ పెద్ద కణితి శ్వాస మార్గానికి అడ్డుగా ఉన్నట్లు గుర్తించామన్నారు. ఆమెకు అత్యవసరంగా ట్రాకియోస్టమి (శ్వాస నాళికను తెరవడం) చేశామన్నారు. ఆమెకు తదుపరి పరీక్షల్లో హైపోఫారింజియల్ క్యాన్సర్ స్వరపేటికకు (లారింక్సు) వ్యాపించి అడ్డంకి కలిగిస్తున్నట్లు తేలిందన్నారు. ఆమెకు వృద్ధాప్యం, ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా ఉపశమన చికిత్స మాత్రమే చేయగలమని నయం చేయడం కష్టమని గుర్తించామన్నారు. ఆమెను ఐసియులో ఉంచి క్యాన్సర్ నిర్ధారించడానికి పిఈటిసిటి స్కాన్, బయాప్సీ పరీక్ష చేయించినట్లు తెలిపారు. ఆమె వయస్సు, ఆరోగ్య పరిస్థితులను పరిగణలోకి తీసుకుని ఆమెకు రేడియేషన్ థెరపీ ఒకటే మార్గమని గుర్తించి ఆమెకు హైపోఫ్రాక్షనెటెడ్ రేడియో థెరపీ చికిత్స అందించినట్లు తెలిపారు. ఆమె చికిత్స అనంతరం క్రమంగా తీవ్ర అనారోగ్యం నుండి కోలుకుని మరల నడవడం ప్రారంభించిందన్నారు. మూడు నెలల తర్వాత మరల ఆమెను పరీక్షించగా క్యాన్సర్ నుంచి పూర్తిగా విముక్తి పొందినట్లు వైద్యులు ప్రదీప్ తెలిపారు. సోమాజిగూడ యశోదలో మెదడు కణతులు, ప్రోస్టేట్, ఊపిరితిత్తులు, కాలేయ క్యాన్సర్ వంటి వాటికి ఐదు రోజుల్లో క్యాన్సర్ చికిత్స, ఆసుపత్రుల సందర్శనలను తగ్గించడం, రోగి ఒత్తిడిని తగ్గించడం, దుష్ప్రభావాలు లేకుండా చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. 90ఏళ్ల వయస్సు గల రోగులకు కూడా సురక్షితంగా చికిత్సలు చేయవచ్చునని తెలిపారు. ఎంఆర్‌ఎల్‌ఐఎన్‌ఏసితో ప్రపంచ క్యాన్సర్ సంరక్షణలో భారతదేశం పెద్ద ముందడుగు వేసిందన్నారు. అంకాలజీ విభాగంలో ఎంఆర్‌ఎల్‌ఐఎన్‌ఏసి ఓ గొప్ప వరమన్నారు. యశోద సోమాజిగూడ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను ఖమ్మం జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రంలో వైద్యులు వినీత్ ఇలాపురం, శ్రీధర్‌రావు, బాలకృష్ణ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# 25 నుంచి జెవివి సమ్మర్ క్యాంపు

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఈనెల 25 నుంచి 30 వరకు జెవివి ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి. మోహన్, కె. రామారావు లు గురువారం తెలిపారు. ఖమ్మం ఎన్నెస్పి క్యాంపులోని నిర్మల్ హృదయ్ స్కూల్‌లో విద్యార్థులకు ఈనెల 25 నుంచి 30 వరకు సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి 10 గంటల వరకు క్యాంపు జరుగుతుందన్నారు. 25న డ్రాయింగ్, 26న చేతివ్రాత, 27న సైన్స్, 28న లాంగ్వేజ్, 29న పాటలు, 30న మ్యూజిక్‌పై శిక్షణ ఉంటుందని తెలిపారు. ఆరు నుంచి 10 తరగతుల విద్యార్థులకు ఈ క్యాంపులో పాల్గొని విజయవంతం చేయాలని అధ్యక్ష, కార్యదర్శులు వి. మోహన్, కె. రామారావు, కోశాధికారి టి. శివన్నారాయణ, క్యాంపు ఇంచార్జి రమేష్ లు తెలిపారు.

# శ్రీ భగీరథ మహర్షి ఆశయాలు స్ఫూర్తిదాయకం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** శ్రీ భగీరథ మహర్షి ఆశయాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని జిల్లా బిసి అభివృద్ధి అధికారి జి. జ్యోతి తెలిపారు. గురువారం జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఖమ్మం ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో శ్రీ భగీరథ మహర్షి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీ భగీరథ మహర్షి విశిష్టతను కొనియాడారు. సమాజాభివృద్ధి కోసం వారు చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. వారు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అశోక్, సోమ శ్రీనివాసరావు, వేముల యాకయ్య, పెద్ది శ్రీనివాస్, ఎస్. బాలకృష్ణ, బి. విజయ్‌కుమార్, అనిశెట్టి లక్ష్మి నారాయణ, టి. రంగనాథ స్వామి, బిసి కుల సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మకు నివాళులర్పించిన మేయర్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ అధ్యక్షులు, కార్పొరేటర్ కమర్తపు మురళీ మాతృమూర్తి బతుకమ్మ మృతికి మేయర్ పునుకొల్లు నీరజ నివాళులర్పించారు. గురువారం బతుకమ్మ దశ దిన కర్మ సందర్భంగా ఈఆర్ఆర్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఉపమేయర్ ఫాతిమాజోహరా ముక్తార్, కార్పొరేటర్లు మందడపు లక్ష్మి మనోహర్, దాదె అమృత సతీష్, నాయకులు పాకాలపాటి శేషగిరి, రుద్రగాని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వర్టు నిర్మాణానికి తొలి అడుగు

**-పరిశీలించిన కౌన్సిలర్ దండి రంగారావు**



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురంమున్సిపాలిటీ 28వ వార్డులోని శ్రీరామ్‌నగర్‌కాలనీ ప్రధాన దారిలో ఉన్న ఏదులాపురం చెరువు అలుగు కాల్వపై నిర్మించనున్న కల్వర్టుకు మున్సిపల్ అధికారులు గురువారం మార్కింగ్ చేశారు. దీంతో దీర్ఘకాల సమస్యకు తెరపడి, కల్వర్టు నిర్మాణానికి తొలి అడుగుపడింది. ఈ మార్కింగ్ ఏర్పాటును 28వ వార్డు సిపిఐ కౌన్సిలర్ దండి రంగారావు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..కల్వర్టు నిర్మాణాన్ని త్వరితగతిన నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాటేపల్లి నవీన్‌బాబుకు అభినందనల వెల్లువ



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ప్రియదర్శిని విద్యా సంస్థల అధినేత డాక్టర్ కాటేపల్లి నవీన్‌బాబుకు అభినందనలు వెల్లువల కొనసాగుతున్నాయి. ఆయనను జేఎన్‌టీయూ పాలకమండలి సభ్యునిగా నియమించడంపై హర్షాతిరేఖలు వ్యక్తమవుతున్నాయి. ఈ మేరకు గురువారం కళాశాలలోని ఆయన చాంబర్‌లో మాజీ సైనిక ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలను అందజేసి, శాలువలతో సత్కరించారు. విద్యారంగ సేవలకు గాను లభించడం ఎంతో గర్వకారణం అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి. గోపాల్, అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, మాజీ సైనిక ఉద్యోగులు ఎస్ఎం అరుణ్, హనుమంతరావు, దళితరత్న కోటపాటి రుక్మారావు, హైకోర్టు అడ్వకేట్ నాళ్ళ భానుచందర్, అంబేద్కర్ విశ్వవిద్యాలయం డిగ్రీ లెక్చరర్ వడిగా రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మాత జయంతి అధికారికంగా ప్రకటించడం పట్ల హర్షం



**ప్రజాపక్షం/వైరా:** వైరాలో కాంగ్రెస్ ప్రభుత్వం వాసవి మాత జయంతి ఉత్సవాలను అధికారికంగా ప్రకటించడం పట్ల ఆర్యవైశ్య కార్పొరేషన్ ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ జిల్లా ఇంచార్జి గ్రంధి ప్రవీణ్‌కుమార్, వైరా నియోజకవర్గ ఇంచార్జి ఆత్మకూరి శేషగిరిరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, మిట్టపల్లి రాఘవరావు, గుండెల రవి తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు గ్రామంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆవిర్భావ దినోత్సవం

### -లెనిన్ జయంతి సందర్భంగా జెండా ఆవిష్కరణ



**ప్రజాపక్షం/కూసుమంచి:** సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ 57వ ఆవిర్భావ దినోత్సవం, కామ్రేడ్ లెనిన్ 156వ జయంతి సందర్భంగా పాలేరు గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామ కార్యదర్శి బత్తుల రాంబాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో న్యూడెమోక్రసీ పాలేరు డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ భూమి, భుక్తి, పేద ప్రజల విముక్తి కోసం 1969 ఏప్రిల్ 22న పైలా వాసుదేవరావు, చారు మజుందార్, చంద్ర పుల్లారెడ్డి, తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు నాయకత్వంలో సిపిఐ(ఎంఎల్)ఆవిర్భవించిందని తెలిపారు. అప్పటి నుండి అనేక ఉద్యమాల ద్వారా ఆదివాసి, గిరిజన, పేద ప్రజలకు లక్షల ఎకరాల భూమి పంపినట్లు పేర్కొన్నారు. ఈ పోరాటాల్లో రామ నరసన్న, ఎల్లన్న, రవన్న, కోటన్న, లింగన్న, పొట్లపల్లి శ్రీశైలం, కేతుబోయిన రాధాకృష్ణ తదితరులతో కలిపి సుమారు 16వేల యమంది అమరులయ్యారని గుర్తు చేశారు. కేంద్రంలోని బీజేపీ, ఆర్ఎస్సెస్ పాలనపై ఆయన విమర్శలు గుప్పిస్తూ, దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తున్నారని ఆరోపించారు. రైతు వ్యతిరేక చట్టాలను రైతుల పోరాటాలతో రద్దు చేయించామని, కార్మిక హక్కులను హరించే లేబర్ కోడ్స్ తీసుకువచ్చారని పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్యపై కూడా కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. తెలంగాణలో రేవంత్ సర్కార్ ఎన్నికల హామీలు నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు బత్తుల ఉప్పయ్య, దోమల వెంకన్న, భక్తుల వీరన్న, చేపల కృష్ణయ్య, చల్ల శ్రీను, అద్దంకి వెంకటాచారి, బత్తుల సురేందర్, సురకంటి కోటిరెడ్డి, బుక్య బద్దు, భూక్య లక్ష్మ , బుక్య పుల్ సింగ్, చాపల పెదరామన్న, బత్తుల పెద్ద వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జెండా ఆవిష్కరణ



**ప్రజాపక్షం/కారేపల్లి:** కారేపల్లి మండలం మాదారం, పేరుపల్లి గ్రామాల్లో కారల్ మార్క్స్, కామ్రేడ్ లెనిన్ జయంతులు, ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జెండాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ కారేపల్లి మండల కార్యదర్శి వై ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం, నక్సల్బరీ, శ్రీకాకుళం ఉద్యమాల స్ఫూర్తితో భూమి, భుక్తి కోసం పోరాటాల ద్వారానే ప్రజల విముక్తి సాధ్యమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉద్యమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కోయిల శ్రీనివాస్, కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, బి వీరు, కావేటి నాగేశ్వరరావు, వై జానకి, గడ్డం వెంకన్న, అల్లెం గురువయ్య, బైరుమల్ల లక్ష్మ య్య, చంద్రయ్య, సుగుణ, మంగమ్మ, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం కలెక్టరేట్ వద్ద మొక్కజొన్న రైతుల మహాధర్నా

### -నేడు భారీ సమీకరణకు పిలుపు



**ప్రజాపక్షం/కారేపల్లి:** మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల సమస్యలపై నేడు ఉదయం 10గంటలకు ఖమ్మం కలెక్టరేట్ వద్ద రైతుల మహాధర్నా, ముట్టడి కార్యక్రమం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల నాయకులు, మాజీ దిశ కమిటీ సభ్యులు లకావత్ లక్ష్మ ణ్ అన్నారు. ఈ ధర్నాకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, ఖమ్మం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎంఎల్సి తాతా మధుసూదన్, మాజీ ఎంఎల్ఏ సండ్ర వెంకట వీరయ్య, జిల్లా మాజీ ప్రజాప్రతిషత్ ఛైర్మన్ లింగాల కమల్‌రాజ్, పాలేరు మాజీ ఎంఎల్ఏ కందాల ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొననున్నారని తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఇంచార్జులు, పార్టీ శ్రేణులు కూడా హాజరవుతారని పేర్కొన్నారు. సింగరేణి మండలంలోని ముఖ్య నేతలు, కార్యకర్తలు, అలాగే అన్ని గ్రామాల మొక్కజొన్న రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నేషనల్ టాలెంట్ టెస్ట్‌లో పాల్వంచ విద్యార్థి ప్రతిభ

### - జాతీయ స్థాయిలో ద్వితీయ ర్యాంకు




**ప్రజాపక్షం/పాల్వంచ :** ఒలంపియాడ్ అంతర్జాతీయ స్థాయిలో 20252026 విద్యా సంవత్సరానికి నిర్వహించిన పోటీ పరీక్షలలో పాల్వంచ నారాయణ పాఠశాలలో 9వ, తరగతి చదువుతున్న పట్టణం నెహ్రూనగర్‌కు చెందిన అంబడిపూడి నరేందర్, శ్రీలతల కుమార్తె భవిష్యశ్రీ ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ సంధర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పూరేటి నరసింహారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో బుధవారం అవార్డులను ప్రధానోత్సవం జరిగింది. నారాయణ పాఠశాలల జీఎం గోపాల్‌రెడ్డి, ఈటెక్నో ఆర్ అండ్ డిహెచ్ అనిల్ కుమార్, ఈ ఛాంప్స్ ఆర్ అండ్ డి హెడ్ స్వాతిలక్ష్మి, ఏజిఎం రాంకీ చేతుల మీదుగా విద్యార్థి సాయి భవిష్యశ్రీకి కంప్యూటర్ ట్యాబ్, మెడల్, షీల్డ్, సర్టిఫికెట్‌ను ప్రధానం చేశారని చెప్పారు. మారుమూల ప్రాంతమైన పాల్వంచ నుండి జాతీయ స్థాయి ర్యాంకు సాధించటం గర్వకారణమన్నారు.

# ఊపందుకున్న యాసంగి వరి కోతలు

### కొనుగోలు కేంద్రాలు లేక రైతుల గగ్గోలు - దీనావస్థలో రైతులు



**ప్రజాపక్షం/బోనకల్ :** బోనకల్ మండలంలో యాసంగి వరి కోతలు ఊపందుకున్నాయి. పొలాల్లో రైతు చెమట చుక్కలు నేలతో కలుస్తున్నాయి. నెలల తరబడి అప్పులు చేసి ఆశలు పెట్టుకుని పండించిన పంట చేతిలోకి వచ్చింది. కాని ఆ పంటను అమ్ముకునే దశలో రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితి మాత్రం దారుణంగా ఉంది. ప్రభుత్వం మాటల్లో మాత్రం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని గొప్పలు చెప్పుకుంటుందని కాని వాస్తవ పరిస్థితి ఏమిటంటే కేంద్రాలు ఎక్కడా కన్పించడం లేదు, కన్పించిన చోట్ల పనికిరాని ఏర్పాట్లు మాత్రమే ఉన్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. రైతు వరి తీసుకుని కేంద్రానికి వెళ్తే ఖాళీ ప్రాంగణం లేక, బస్తాలు, టూర్పాలు లేక, తూకం యాంత్రాలు సరిగ్గా లేక సిబ్బంది కన్పించక ఇది కొనుగోలు కేంద్రం కాదు రైతును అవమానించే కేంద్రంఅంటూ తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఎండలో మండుతున్న సూర్యుడి కింద రైతులు తమ వరిని రోడ్లపక్కన ఆరబోసుకుంటూ కాపలా కాస్తున్నారు. ఒక్కసారిగా వర్షం పడితే పంట పూర్తిగా నాశనం అయ్యే పరిస్థితి ఉన్నా ప్రభుత్వం మాత్రం ఏ మాత్రం పట్టించుకోవటం లేదని రైతులు వాపోతున్నారు. రైతులు పంట పండిస్తే చాలు కొనడం మా పని కాదని అన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని రైతులు మండిపడుతున్నారు. ప్రతి యాసంగి సీజన్‌లో ఇదే పరిస్థితి దాపురిస్తుందని, దీంతో తమ పంటలను దళారులకు తక్కువ రేటుకు అమ్ముకుని తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని రైతులు కన్నీమున్నీరవుతున్నారు. మండలంలో ఆలస్యంగా అరకొరగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినా సరైన సౌకర్యాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని రైతు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికైనా రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతన్నలను ఆదుకోవాలని రైతు సంఘాల నాయకులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# వీధికో బెల్ట్ షాపు..!

- అధిక ధరలకు మద్యం విక్రయాలు
- ఎక్సైజ్, మద్యం వ్యాపారుల కనుసన్నల్లోనే..
- రోడ్డున పడుతున్న అనేక కుటుంబాలు






**ప్రజాపక్షం/సత్తుపల్లిః** గుడి అంటే భయం లేదు, బడి అంటే గౌరవం లేదు వారికి కావాల్సిందలా అక్రమ సంపాదనే. అక్రమ సంపాదన అని ఎందుకు అంటున్నామంటే ఒక్కో సీసాపై ఎం.ఆర్.పి కంటే అదనంగా రూ.30 నుండి 50 తీసుకుంటున్నారు. షాపులు బంద్ చేసే పని లేదు. ఎటువంటి లైసెన్స్ అవసరం లేదు. 24 గంటలు అమ్మకాలు కొనసాగుతుంటాయి. భారీ పెట్టుబడితో పనిలేదు. పలుకుబడి ఉన్న వారు, అక్షరం జ్ఞానం కలిగినవారు, కాస్తో, కూస్తో ఆర్థికంగా ఉన్నవారే ఈ బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. కష్టపడే పనిలేకుండా రోజుకు రూ.1,000 నుండి రూ.3,000 సంపాదిస్తున్నారు ఈ బెల్ట్ షాపులను నిర్వహిస్తూ. మహిళలు సైతం షాపుల్లో దర్జాగా కూర్చిన మద్యం అమ్ముతున్నారంటే అక్రమ సంపాదనపై ఎంత మమకారం ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. గతంలో భార్యలను బయటకు పంపని భర్తలు సైతం నేడు బెల్ట్ షాపులలో భార్యామణులను కూర్చోబెట్టి పరాయి మగవాళ్ళకు పెగ్గులకు,పెగ్గులకు మద్యం అమ్మిస్తుండటం జుగుప్సాకరంగా కనిపిస్తుంది. బ్రతకటానికి ఎంతకు దిగజారుతున్నారంటే పది మందిలో మంచి పేరు, పలుకుబడి ఉన్నవారు కూడా ఈ వ్యాపారంలోకి దిగటాన్ని బట్టే అర్థమవుతుంది. ఈ బెల్ట్ షాపుల నిర్వహణకు ప్రభుత్వం నుండి లైసెన్స్ అవసరం లేదు. కావాల్సిందల్లా మద్యం మాఫియా మద్దత్తు. ఎక్సైజ్ శాఖ వారి వైపుకు రాకుండా రాజకీయ పలుకుబడి, చేతిలో ఓ లక్ష ఇంతే. సామాన్యుల జేబులకు చిల్లు పెడుతూ, సమయపాలన లేకుండా వ్యాపారం చేసుకుంటున్నారు బెల్ట్ నిర్వాహకులు. గతంలో పల్లెల్లో గుట్టు చప్పుడు కాకుండా సాగిన బెల్ట్‌షాపులు నేడు పల్లెల్లు, పట్టణాలు అనే తేడా లేకుండా విచ్చలవిడిగా వెలుస్తున్నాయి బెల్ట్‌షాపులు. బ్రాండెడ్ మద్యం సైతం ఇక్కడే లభ్యమవుతుండటంతో మద్యం ప్రియులు ఈ బెల్ట్ షాపులకు క్యూ కడుతున్నారు. అదీ కాక ఏ సమయంలోనైనా మచింగ్ కు పచ్చడి, చికెన్, మటన్ లాంటివి ఫ్రీగా దొరుకుతుండటంతో మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది బెల్ట్ దుకాణం. బయటకు కిరాణ సామాన్లతో డెకరేట్ చేసి లోపల మాత్రం మాంచి కిక్కిచ్చే మద్యం మచ్చింగ్ అందిస్తున్నారు బెల్ట్ నిర్వాహకులు. వైన్ షాపుల కౌంటర్ కంటే బెల్ట్ షాపు కౌంటర్ నిండి భారీగా లాభాలు వస్తుండటంతో లాటరీలలో షాపులు దక్కించుకున్న వారు సైతం బెల్ట్ షాపులపై మక్కువ చూపుతూ బ్రాండెండ్ మద్యాన్ని అక్కడ కోటర్ కి రూ. 50 అధనంగా అమ్మి సొమ్ముచేసుకుంటున్నారు. ఎక్సైజ్ శాఖ వారు ఒకవేళ దాడులు చేస్తే మద్యం మాఫియా ప్రత్యక్షమై ఎక్కడి దొంగలు అక్కడే గప్ చుప్ సాంబార్ బుడ్డి అంటున్నారు. మద్యం మాఫియాకు ఎవ్వరైనా ఎదురు తిరిగితే వారిపై అదేశాఖను ఉపయోగించి ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్ళు తాగిస్తున్నారని తక్షణమే బెల్ట్ మాఫియా బెండ్ తియ్యాలని ప్రజలు కోరుతున్నారు.

**ఎక్సైజ్ సీఐ వివరణ...**

సత్తుపల్లి మండలంలో గుడి ఎదుట, బడి పక్కన బెల్ట్ షాపుల నిర్వహణపై ఎక్సైజ్ సీఐను వివరణ కోరగా గుడి, బడి చుట్టుపక్కల ప్రాంతాలలో బెల్ట్ షాపులు ఉన్నట్లు తమ దృష్టికి తీసుకువస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, బెల్ట్ షాపుల నిర్వహణ చట్టరీత్యా నేరమని, స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి మధ్యాన్ని సీజ్ చేస్తామంటున్నారు. బయటకు కిరాణా షాపులు నడుపుతున్నట్లు చేస్తూ లోపల మద్యం అమ్మే వారిని గుర్తించామని, త్వరలోనే స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బెల్ట్ షాపుల బెండు తీస్తామన్నారు.

# ఎండల్లో ఆరిపోతున్న వరి ధాన్యం

-22 రోజులు గడిచినా కొనుగోలు లేదు
-రామచంద్రాపురం రైతుల ఆవేదన



**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురం మండలం నెల్లిపాక సహకార సంఘ పరిధిలోని రామచంద్రాపురం గ్రామ రైతులు వరి ధాన్యం కొనుగోలు విషయంలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వరి కోత పూరై ఇప్పటికే 22 రోజులు గడిచినా, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కాకపోవడం రైతులను ఆందోళనకు గురి చేస్తోంది. రైతులు వివరాల ప్రకారం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి తేమ శాతం పరీక్షలు కూడా నిర్వహించి ధాన్యం కొనుగోలుకు అనుకూలమని సూచించినప్పటికీ, ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలు సక్రమంగా ప్రారంభం కాలేదు. ఈ నేపథ్యంలో సోమవారం రైతులు జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ సమస్యను వివరించారు. వెంటనే స్పందించిన కలెక్టర్, రెండు రోజులలో ధాన్యం కొనుగోలు ప్రారంభమవుతుందని హామీ ఇచ్చారు. అయితే ఆ తరువాత అధికారులు గ్రామానికి వచ్చినప్పటికీ ఎటువంటి స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడం రైతుల్లో అసంతృప్తిని పెంచింది. ప్రస్తుతం తీవ్ర ఎండల కారణంగా ధాన్యం పొలాల్లోనే ఆరిపోతుండటంతో, రైతులు భారీ నష్టాలను చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పెట్టిన ఖర్చులు తిరిగి రావడమే కాకుండా, ధాన్యం నాణ్యత తగ్గిపోవడంతో మార్కెట్‌లో ధరలు పడిపోతాయనే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మా కష్టానికి తగిన ఫలితం దక్కేలా అధికారులు వెంటనే చర్యలు తీసుకుని ధాన్యం కొనుగోలు ప్రారంభించాలని రామచంద్రాపురం రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రెండో రోజూ కొనసాగిన ఆర్టీసీ కార్మికుల సమ్మె

- తాత్కాలిక సిబ్బందితో బస్సులు తిప్పుతున్న యాజమాన్యం
- గేటు ముందు బైఠాయించిన కార్మికులు
- నీడ లేకుండా టెంటు తొలగించిన పోలీసులు
- మణుగూరులో కార్మికులు ముందస్తు అరెస్టులు
- కార్మికులు జీవితాలతో చెలగాటం సరికాదు : శివాజీ





**టెంటు పీకేసిన పోలీసులు:** కార్మికులు నీడ కోసం ఏర్పాటు చేసుకున్న టెంట్‌ను పోలీసులు రాత్రికి రాత్రే తొలగించడంతో పట్టణంలో తీవ్ర చర్చసాగింది. డిపో పరిధిలోని కార్మికులు వచ్చి ఆందోళన చేయకుండా పోలీస్ ఆంక్షలు విధించారు.

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఆర్టీసి కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం జేఏసి ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె గురువారాని మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా భద్రాచలం డిపో ప్రాంగణంలో కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. గేటు ముందు భైఠాయించి నినాదాలు చేశారు. కార్మికులు శాంతియుతంగా చేస్తున్న సమ్మెకు అంతా మద్దతు తెలిపాలని నేతలు కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను కాపాడే ఆర్టీసి కార్మికుల జీవితాలతో పాలకులు చెలగాటం ఆడుతున్నారని పలువురు నేతలు మండిపడ్డారు. కార్మికులు సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా పట్టణ కన్వీనర్ మానిరెడ్డి శివాజీ, ఏఐటియూసి పట్టణ కార్యదర్శి కంభంమెట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం చేస్తున్న సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

అదే విధంగా ఎంఆర్‌పిఎస్ నాయకులు దేపంగి రమణయ్య, రావులపల్లి ఈశ్వరయ్య మాట్లాడుతూ కార్మికుల శ్రేయస్సును పాలకులు పక్కదారి పట్టిస్తున్నారని, ప్రభుత్వం పంతానికి పోయి ఓట్లు వేసి గెలిపించి ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక జేఏసి నేతలచో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలన్నారు.

**బస్సులు తిప్పుతున్న తాత్కాలిక సిబ్బంది :** కార్మికుల సమ్మె కారణంగా బస్సులు నిలిచిపోకుండా యాజమాన్యం జాగ్రత్తలు పడుతోంది. భద్రాచలం డిపోలో డ్రైవర్లు, కండక్టర్లను నియమించి బస్సులను తిప్పుతున్నారు. కొన్ని బస్సులు కండక్టర్లు లేకండానే తిరుగుతున్నాయి.

**మణుగూరు కార్మికుల ముందస్తు అరెస్టు :** మంత్రి పొంగులేటి పర్యటనను పురస్కరించుకుని మణుగూరు ఆర్టీసికి చెందిన కార్మికులను ముందస్తు అరెస్టుచేశారు. వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి చాలాసేపటి తర్వాత పూచికత్తుతో విడిచిపెట్టారు. మణుగూరు డిపో పరిధిలో కార్మికులు రెండో రోజు కూడాసమ్మెలో పాల్గొని శాంతి యుత నిరసన తెలిపారు. కార్మికులు చేస్తున్న సమ్మెకు సీపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఇల్లెందు డిపో పరిధిలో కార్మికుల చేస్తున్న సమ్మె శాంతియుతవాతావరణలో సాగుతోంది. సిపిఐ నాయకులు సమ్మె వద్దకు చేరుకుని మద్దుతు తెలిపి సంఘీభావం ప్రకటించారు.

# అక్రమ మట్టి తవ్వకాలపై కఠిన చర్యలు

-అనుమతి లేకుండా తవ్వకాలు అస్సలు సహించం
-తహశీల్ధార్ సైదులు హెచ్చరిక




**ప్రజాపక్షం/కూసుమంచి:** మండల పరిధిలోని గురవాయిగూడెం గ్రామంలో జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలపై కూసుమంచి మండల రెవెన్యూ అధికారులు కఠినంగా వ్యవహరించారు. గ్రామ పరిసర ప్రాంతాల్లో అనుమతి లేకుండా మట్టి తవ్వుతున్నారన్న సమాచారం అందడంతో తహసీల్ధార్ సైదులు తక్షణమే స్పందించి దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా ఒక జెసిబి, ఎనిమిది ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను ప్రజాపక్షం విలేకరి కూసుమంచి తహసీల్దార్ సైదులును కోరగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు జరగటం తీవ్రమైన నేరమని స్పష్టం చేశారు. పాసుపుస్తకాలు ఉన్నప్పటికీ సంబంధిత రైతులు కానీ మరెవరైనా అనుమతి లేకుండా మట్టి తవ్వడం, ఒక చోట నుండి మరోచోటికి తరలించడం చట్ట విరుద్ధమని తెలిపారు. ఇటువంటి చర్యలు పర్యావరణానికి హాని కలిగించడంతో పాటు వ్యవసాయ భూములను నాశనం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భూమి అనేది రైతులు సాగు చేసుకోవడానికి మాత్రమే, కానీ వ్యాపార ప్రయోజనాల కోసం వినియోగించడం సరైంది కాదని ఆయన అన్నారు. అక్రమ తవ్వకాల ద్వారా కొంత మంది లాభపడేందుకు ప్రయత్నించడం సమాజానికి హానికరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి చర్యలు మండలంలో ఏ గ్రామంలో జరిగిన, కొనసాగిన కఠిన, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టుబడిన వాహనాలలో ఒక జెసిబి, ఎనిమిది ట్రాక్టర్లు మండలంలోని గట్టుసింగారం గ్రామానికి చెందినవీగా గుర్తించిన రెవెన్యూ, పోలీస్ అధికారులు కేసులు నమోదు చేశారు. ఈ ఘటనతో స్థానికంగా కలకలం రేగింది. గ్రామస్తులు అధికారుల చర్యలను స్వాగతిస్తూ, ఇటువంటి అక్రమ కార్యకలాపాలను పూర్తిగా అరికట్టాలని కోరుతున్నారు. రెవెన్యూ, పోలీస్ శాఖలు సంయుక్తంగా మరింత నిఘా పెంచి అక్రమ మట్టి తవ్వకాలపై కట్టడి చేయాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటన అక్రమ తవ్వకాలపై అధికారుల కఠిన వైఖరికి నిదర్శనంగా నిలుస్తోంది.

# కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలుపుకోవాలి

- కొత్తగూడెంలో మహాధర్నా
- సమస్యల పరిష్కారం కోసం నినదించిన కార్మికులు
- సంఘీభావం తెలిపిన బిఆర్ఎస్ నేత రాజేందర్



**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం డిపో పరిధిలో ఆర్టిసి కార్మికుల జేఏసి ఆధ్వర్యంలో మహాధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్రకార్యదర్శి కందుల భాస్కర్ మాట్లాడారు. కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. పాలకులకు కార్మికుల పట్ల చిత్తశుద్ధి లేదని, తెలంగాణ తొలి ప్రభుత్వంలో కేసిఆర్ ఇవే పోడకలు పోయారని, ఆయనకు ప్రజలు, కార్మికులు తగిన బుద్ది చెప్పారనిఅన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న మహా లక్ష్మీ పథకం విజయవంతంగా కొనసాగుతోందని అంటే ఆర్‌టిసి కార్మికులు కృషి అని, ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ పథకాన్ని ముందుకు తీసుకెళుతున్నారు. శాంతియుత నిరసనలు తెలిపే కార్మికుల పట్ల ప్రభుత్వ వ్యవహరిస్తున్న తీరు విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చర్చలకు ఆహ్వానించి కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు.

**బిఆర్ఎస్ సంఘీభావం :** ఆర్‌టిసి కార్మికుల సమ్మెకు బిఆర్ఎస్ నాయకులు, మాజీ గ్రంధాలయ చైర్మన్ దిండిగాల రాజేందర్ సంఘీభావం ప్రకటించి సమ్మెకు వద్దకు చేరుకుని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయమైన హక్కుల కోసం కార్మికులు సమ్మెకు దిగారని, ప్రభుత్వంలో విలీనం చేస్తామని కల్లబొల్లి మాటలుచెప్పి మోసం చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా వారి డిమాండ్లను పాలకులు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## మూతికి నల్ల మాస్కులు ధరించి కార్మికుల మౌన నిరసన



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ఐటీసీ పీఎస్‌పీడీ అడ్మిన్ బ్లాక్ వద్ద కార్మిక జేఏసీ ఆధ్వర్యంలో గురువారం కార్మికులు వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. మూతికి నల్ల మాస్కులు ధరించి మౌన ప్రదర్శన చేపట్టి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కార్మికులు మాట్లాడుతూ 13వ వేతన ఒప్పందంలో ఉన్న పెండింగ్ సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాకపోవడం, అలాగే 14వ వేతన ఒప్పందం జాప్యం కావడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్మికులకు రూ 22వేల ప్యాకేజీ వేతనం అమలు చేయాలని, 100శాతం అన్‌లిమిటెడ్ మెడికల్ సదుపాయాలు కల్పించాలని, పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికులకు సముచిత వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్మిక జేఏసీ కన్వీనర్ సానికొమ్ము శంకర్‌రెడ్డి మాట్లాడుతూ గుర్తింపు సంఘం యూనియన్, మేనేజ్మెంట్ కార్మికులకు అనుకూలంగా వెంటనే వేతన ఒప్పందం చేయాలని కోరారు. లేనిపక్షంలో కార్మిక జేఏసీ తీసుకునే తదుపరి నిర్ణయాలకు మేనేజ్మెంట్, యూనియన్ పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో కార్మికుల ఆందోళనలు మరింత ఉధృతం చేసే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. కార్మికుల ప్రయోజనాల కోసం అవసరమైతే జేఏసీతో కలిసి ముందుకు రావాలని గుర్తింపు సంఘాన్ని కూడా సూచించారు.

## ఎక్సైజ్ స్టేషన్‌లో సీఐ తీరు బాధకరం

### ఫోన్‌లు సిబ్బందికి అప్పగిస్తేనే స్టేషన్‌లోకి ఎంట్రీ
### జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తాం

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ఎక్సైజ్ స్టేషన్ లోకి రావాలంటే సెల్ ఫోన్ లను సిబ్బంది కి ఇస్తేనే లోపలికి రావాలని సీఐ ఆదేశించటం బాధకరమని చెరుకు అభివృద్ధి మండలి (సీడీసీ) డైరెక్టర్ గుడిమళ్ల మధు ఆరోపించారు. గురువారం ఎక్సైజ్ స్టేషన్ కు మోటాపురం గ్రామానికి చెందిన కొంత మందితో కలిసి వెళ్లిన సందర్భంలో లోపలికి వెళ్లకుండా సిబ్బంది సెల్ ఫోన్ లు డిపాజిట్ చేయాలని అడ్డుకోవటం పద్దతి కాదన్నారు. ప్రజాప్రతినిధులు, సామాన్యులు ఎవరూ వచ్చినా సెల్ ఫోన్ లు తీసుకోవటం సరైన పద్దతి కాదన్నారు. స్టేషన్ కు వచ్చినా వారికి కనీసం మెట్లు ఎక్కనీయకుండా బయటే నిలబెట్టి అవమానించే పద్దతి నేలకొండపల్లి ఎక్సైజ్ స్టేషన్ లో జరుగుతుందని ఆరోపించారు. స్టేషన్ కు వచ్చే వారి పట్ల అనుచితంగావ్యవహరించిన సీఐ పై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. సీఐ పై తగిన చర్యలు తీసుకోకుంటే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీ.వెంకటేశ్వర్లు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ విషయం పై నేలకొండపల్లి ఎక్సైజ్ సీఐ రమేష్ ను వివరణ కోరగా తాను ఎవరిని అవమానించలేదని, కాన్ఫరెన్స్ కాల్ లో ఉన్నానని, వెయిట్ చేయమన్నానని అంతే తప్ప ఎవరిని అవమానించలేదని పేర్కొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను పరిశీలించిన కలెక్టర్



**ప్రజాపక్షం/పినపాక:** పినపాక మండలం గోపాలరావుపేట వద్ద రూ 250 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా భూ నిర్వాసితులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల భవన నిర్మాణంలో నాణ్యత పాటించాలని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. విద్యా ప్రమాణాల పెంపునకు ఈ స్కూల్ ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. అనంతరం బోటిగూడెం, తోగూడెం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి తగు సలహాలు సూచనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, స్థానిక సర్పంచ్, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి సువర్ణ పుష్పార్చన



**ప్రజాపక్షం/పాల్వంచ :** మండల పరిధి కేశవాపురం, జగన్నాధపురం గ్రామాల మద్యన కొలువై ఉన్న (శ్రీకనకదుర్గ ) పెద్దమ్మతల్లి దేవాలయంలో గురువారం పురస్కరించుకొని అమ్మవారికి 108 సువర్ణ పుష్పాలతో ఘనంగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఈ సంధర్భంగా పెద్దమ్మతల్లికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు జరిపించారు. 27న టెండర్ : ఆలయానికి చెందిన రెండు ఏసి ఫంక్షన్‌హాల్స్, నూతన కాంప్లెక్స్‌లోని ఒకటి, రెండు షాపులకు, పూలు, పూల దండలు విక్రయించుకొనేందుకు, పోటోలు తీసుకొనేందుకు లీజు హక్కులకుగాను ఈ నెల 27వ, తేదీన ఆలయంలో టెండర్ కం బహిరంగ వేలములు నిర్వహిస్తున్నామని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎన్. రజనీ కుమారి తెలిపారు. మరిన్ని వివరాల కోసం దేవస్థాన కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## మ్యాపింగ్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/పాల్వంచ :** ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని తహశీల్దార్ దారా ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్‌కు సంభంధించి మండలంలోని ఓటర్లు అందరు మీరు 2002 సంవత్సరంలో ఏ ప్రాంతంలో నివాసం ఉండి ఓటు నమోదు చేసుకున్నారో అట్టి దానికి సంభంధించి 2002 సంవత్సరంలో ఉన్న నియోజక వర్గం నెంబర్, పోలింగ్ కేంద్రం నెంబర్‌తో పాటు క్రమ సంఖ్యను, ప్రస్తుతం నివాసం ఉంటున్న ప్రాంతంలో ఓటరు మ్యాపింగ్ చేసుకొనేందుకు తగు వివరాలను తీసుకొని సంభంధిత బూత్ స్థాయి అధికారిని సంప్రదించి వెంటనే మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు.

# ప్రభుత్వానికి సకల జనుల సెగ తప్పదు

**ప్రజాపక్షం/ మధిర :** ఆర్టిసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని పలు ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చి ఆర్టిసి కార్మికులను సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సకల జనుల సెగ తప్పదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దొండపాటి రమేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం మధిర ఆర్టిసి డిపో వద్ద జరిగిన ఆర్టిసి కార్మికుల సమ్మెకు వారు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఆర్టిసి కార్మికులు సమస్యలను పరిష్కరించకపోవటంతో కార్మికులు ఆందోళన బాట దారి తీసిందని పేర్కొన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే సకల ఉద్యోగులు మరో సకల జనుల సమ్మెకు సిద్ధమవుతారని వారు ప్రభుత్వానికి గుర్తు చేశారు. తక్షణమే ఆర్టిసి కార్మికులతో చర్చించి ఆర్టిసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారు



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్టిసి కార్మికులు లేకుండా ఆర్టిసిని నడిపించే ప్రయత్నం సరైంది కాదని వారు అన్నారు. సమస్యలను పరిష్కరించి ఆర్టిసి సౌకర్యం ప్రజలకు అందించాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి ఉద్యోగులు, కార్మికులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ, ఫోన్ మోజులో పడి బలవుతున్న బాలికలు

**-మహిళల అక్రమ రవాణా నివారణ అందరి బాధ్యత**
**-సీడీపీఓ మెహరున్నిసా బేగం**





**ప్రజాపక్షం/సత్తుపల్లి:** యుక్త వయసు బాలికలు ప్రేమ, పెళ్లి, ఫోన్ మోజులో పడి మోసపోయి వ్యభిచార గృహాలకు అమ్ముడుపోతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు సిడిపిఓ మెహరున్నీసాబేగం. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సత్తుపల్లి మండలం కొత్తూరు రైతు వేదికలో అంగన్‌వాడీ టీచర్లకు మానవ అక్రమ రవాణాపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారంభ మైంది. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి సీడీపీఓ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మెహరున్నిసా బేగం మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద నేరమని, దీని నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సీడీపీఓ మెహరున్నిసా బేగం పిలుపునిచ్చారు. యుక్త వయసు బాలికలు ప్రేమ, పెళ్లి, ఫోన్ మోజులో పడి మోసపోయి వ్యభిచార గృహాలకు అమ్ముడుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ టీచర్లు సమాజంలోని అన్ని వర్గాలతో సన్నిహితంగా ఉంటారని, వారికి ఈ సమస్యలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఆపదలో ఉన్న వారిని గుర్తిస్తే వెంటనే 100, 1098, 1930 టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజ్వల కోఆర్డినేటర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ పద్మశ్రీ డా. సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో ప్రజ్వల సంస్థ ఇప్పటివరకు 32,500 మంది బాలికలను, మహిళలను రక్షించి పునరావాసం కల్పించిందని తెలిపారు. లఘు చిత్రాలు, పవర్ పాయింట్ ప్రజెంటేషన్, గ్రూప్ చర్చల ద్వారా అక్రమ రవాణా, సైబర్ ట్రాఫికింగ్‌పై శిక్షణ ఇస్తున్నామన్నారు. పాఠశాల, గ్రామ స్థాయిలో సమాజ జాగృతి, విద్యార్థి జాగృతి సంఘాలను ఏర్పాటు చేసి అప్రమత్తంగా ఉంటే అక్రమ రవాణాను నిరోధించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజ్వల అసిస్టెంట్ కోఆర్డినేటర్ భూపాల్ నారిమళ్ళ, సూపర్‌వైజర్లు సుజాత, మహాలక్ష్మి , గంగాజలం, రమాదేవి, రజని, సత్తుపల్లి మండల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సిబ్బందికి సన్మానం



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలోని అంగన్వాడీ 3 సెంటర్ సిబ్బందిని తల్లిదండ్రులు గురువారం ఘనంగా సన్మానించారు. సద్గుర్తి కళ్యాణచక్రవర్తి తమ పిల్లలని అంగన్వాడీ సెంటర్ 3కి పంపుతున్నారు. ఆ సెంటర్ టీచర్ ముచ్చింతల మహాలక్ష్మి, ఆయా ముచ్చింతల వెంకటలక్ష్మి లు తమ చిన్నారులను విద్యలోనూ ఆట పాటల్లోనూ చక్కగా తీర్చిదిద్దడంతో వారిద్దరిని కళ్యాణ్‌చక్రవర్తి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బలుసుపాటి జయరాజు, ఉపసర్పంచ్ వేమిరెడ్డి రామిరెడ్డి, సూపర్వైజర్ సరిత, పంచాయతీ సెక్రటరీ అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

## నేటి కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/ బోనకల్ :** ఖమ్మం జిల్లాలో అత్యధికంగా పండించిన మొక్కజొన్న పంట రైతుల పాలిటశాపంగా మారిందని, రైతులు పండించిన మొక్కజొన్న పంటను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు జరగనున్న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బిఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం బిఆర్ఎస్ నాయకుల సమావేశంలో జరిగింది. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్ట్‌లో త్రివేణి విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం / ఖమ్మం విద్యావిభాగం :** నగరంలోని త్రివేణి పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థిని, విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ ఆర్ ఎఫ్ టాలెంట్ టెస్ట్ లో జిల్లా స్తాయిలో పలు ర్యాంకులను సాదించారని పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ తెలిపారు.ర్యాంకు సాదించిన వారిలో పదవ తరగతికి చెందిన దేవి వేంకటసాయి, తోమ్మిదో తరగతికి చెందిన లావణ్యశ్రీ,ఎడవ తరగతికి చెందిన కృష్ణతేజ,నందన్, కనిష్క, షోహత లను పాఠశాల డైరెక్టర్ గోల్లపూడి వీరేంద్ర చౌదరి అబినందించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ త్రివేణి విదార్దులు ప్రతిభా పరీక్షల్లో ముందుంటారని, త్రివేణి విద్యార్ధులు ర్యాంకర్లే కాదు,సుగుణాల భ్యాంకర్లు అని అయన కోనియాడారు. ర్యాంకులు సాదించిన విద్యార్దులకు ఈనెల ఇరవై తోమ్మిదిన హైదరాభాద్ లోని శిల్పకళావేదిక నందు సన్మానించనున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సీబ్బంది పాల్గోన్నారు.



## ఘనంగా సంక్షేమ వారోత్సవాలు

**ప్రజాపక్షం/ఖమ్మం విద్యావిభాగం :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో బాగంగా యస్సీ అబివృద్ది శాఖ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాలు నాలుగోరోజు యస్సీ భాలుర హస్టల్ బిలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వసతి గృహ సంక్షేమాదికారి కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ హస్టల్ విద్యార్దులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియెగం చేసుకోని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో హస్టల్ సిబ్బంది నరేష్,వెంకన్న,శంకర్,తిరుపతిరావు తదితరులు పాల్గోన్నారు.



## నామా శ్రీనుకు పొంగులేటి నివాళి

**ప్రజాపక్షం/కొణిజర్ల :** మండల పరిదిలోని లాలాపురంలో ఇటీవల కాలంలో లైట్‌వెయిట్ బ్రిక్స్ ఫ్యాక్టరీపైనుంచి కిందపడి మృతిచెందిన నామా శ్రీను దశదినఖర్మ గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రేస్‌పార్టీ యువజన నాయకులు తుమ్మల యుగంధర్‌తో కలిసి హాజరైన రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నామా శ్రీను చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్, బొర్రా రాజశేఖర్, మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, రాయల పుల్లయ్య, చింతనిప్పు చలతిరావు, గోరింట్ల పిచ్చారావు, జాలాది రామకృష్ణ, అయిలూరి మోహన్‌రెడ్డి, పాసంగులపాటి రవి, చింతనిప్పు ప్రసాద్, షేక్ ఖాశీం, తేళ్లూరి వీరయ్య, మోదుగువెంకటి తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్‌రెడ్డి, భట్టి చిత్రపటాలకు పాలాభిషేకం



**ప్రజాపక్షం/మధిర :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని అధికారికంగా ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకి ఆర్యవైశ్యకార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాతగుప్తకి, దీనికి సహకరించిన వారందరికీ ఆర్యవైశ్య సంఘం తరుపున నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం మధిర పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అర్చకులు శ్రీనివాసులు శేషాచార్యులు, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు వంగవీటి రాజశేఖర్, దేవాలయం అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, మండల అధ్యక్షులు చారుగుండ్ల నర్సింహామూర్తి, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిరియాల వెంకటరమణగుప్తా, రంగా హన్మంతరావు, దేవిశెట్టి రంగారావు, పుల్లఖండం సత్యనారాయణమూర్తి, కాజా చక్రధర్‌రావు, చలవాది కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సంఘ సేవకుడు లంకా కొండయ్యకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/ మధిర :** ప్రముఖ సంఘ సేవకుడు, హెల్త్ సూపర్వైజర్ లంకా కొండయ్యను షేర్ ఎన్‌జివో డైరెక్టర్ గాదె గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కృష్ణాపురంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ ప్రభుత్వ పాఠశాల నందు ప్రపంచ ధరిత్రి దినోత్సవం(వరల్డ్ ఎర్త్‌డే) సందర్భంగా ప్రముఖులు భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ రాములునాయక్, సర్పంచ్ భూక్యా నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ నర్సింహారావు, షేర్ ఎన్‌జీవో డైరెక్టర్ గోపాల్‌రెడ్డి చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రియల్‌ఎస్టేట్ వ్యాపారి మందలపు వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తీర్థం శివరాంకు సన్మానం



**ప్రజాపక్షం/కొణిజర్ల :** మండల పరిదిలోని తుమ్మలపల్లి గ్రామంలో ఇటీవల ప్రకటించిన ఇంటర్ పలితాల్లో రాష్ట్రస్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించిన తీర్థం శివరాం ను గ్రామస్థులు గురువారం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. తుమ్మలపల్లికి చెందిన శివరాం ఇంటర్‌మీడియట్ ఏన్కూరు ప్రభుత్వ గురుకులంలో చదివాడు. గ్రామానికి చెందిన కట్ల శేఖర్‌బాబు 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ట్యాప్‌ర్యాంకు సాధించిన వారికి నగదు బహుమతులను ప్రకటించారు. తుమ్మలపల్లి గ్రామంనుంచి 10వ తరగతి, ఇంటర్, జేఈఈ, ఎడ్‌సెట్ లలో ర్యాంకులు సాధించిన వారికి ఆర్థిక సహాయాన్ని అందిస్తానని ప్రకటించారు. ఈకార్యక్రమంలో తుమ్మలపల్లి మాజీ సర్పంచ్ కట్ల సత్యం, పుష్పావతి, హైస్కూల్ అజిత, ఉపాధ్యాయులు కొండబోలు రమేష్, గుంటి రమేష్, సత్యనారాయణ, హరీష్, హనుమంతురావు, పద్మ, పుల్లారావు, గడల శ్రీనివాసరావు, బొడ్డుపల్లి కోటేశ్వరరావు, దండు వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## పిసి ఘోష్ కమీషన్‌పై హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు



**ప్రజాపక్షం/ బోనకల్ :** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ గోబెల్స్ ప్రచారం చేయడం ద్వారా కేసిఆర్‌ని, హరీశ్‌రావుని అప్రతిష్టపాలు చేసి రాజకీయంగా లబ్ధిపొందాలని చూసిన కాంగ్రెస్ పార్టీకి హైకోర్టు తీర్పు చెంపపెట్టు అని మాజీ జెడ్పి చైర్మన్, బిఆర్ఎస్ మధిర నియోకవర్గ ఇన్‌చార్జి లింగాల కమల్‌రాజు అన్నారు. గురువారం బోనకల్ మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఫ్రభుత్వం ఈ రెండున్నర సంవత్సరాలు అబద్దాలు ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఈ సమావేశంలో పార్టీ మండల నాయకులు బానోతు కొండ, పారా ప్రసాద్, గద్దల వెంకటేశ్వర్లు, గుండపునేని సుధాకర్, రమేష్, రవిశంకర్, నర్సింహారావు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## నేరడలో ఘనంగా విగ్రహ ప్రతిష్ట



**ప్రజాపక్షం/చింతకాని:** నేరడ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో సీతారామచంద్రస్వామి, వేణుగోపాలస్వామి, వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట గురువారం అత్యంత వైభవంగా జరిగింది. వేలాది మంది ప్రజల రామనామస్మరణతో నేరడ గ్రామం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ధ్వజస్తంభ ప్రతిష్ట జరిగింది. సుమారు 30 వేల మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్థులు , ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశారు.

## రేగళ్ల కుటుంబానికి మువ్వా పరామర్శ

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పట్టణంలోని రాజీవ్ కాలనీకి చెందిన రేగళ్ల నాగేశ్వరరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న టిజిఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు బుధవారం రేగళ్ళ నివాసానికి చేరుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ వ్యవస్థ బలోపేతమే ధ్యేయం

**-అంగన్వాడీ సేవలకు డిజిటల్ శక్తి, సారపాకలో స్మార్ట్ ఫోన్ల పంపిణీ**
**-84 కేంద్రాలకు ఆధునిక సదుపాయాలు**
**-ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు**





**ప్రజాపక్షం/బూర్గంపాడు:** అంగన్వాడీ వ్యవస్థ బలోపేతమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల పరిధిలోని సారపాకలో గల వాసవి ఫంక్షన్ హాల్‌లో అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం సీడీపీవో రేవతి అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లో బాలల భవిష్యత్తుకు పునాది వంటివని, స్మార్ట్ ఫోన్ల ద్వారా సేవల నిర్వహణ మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా మారుతుందన్నారు. ఈకార్యక్రమంలో పంచాయితీ రాజ్ శాఖ డీఈ టీ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఏఈ ఉపేందర్, గృహ నిర్మాణ శాఖ ఏఈ ఉదయ్ కిరణ్, సూపర్వైజర్లు సక్కుబాయి, స్వరాజ్యం, పోషణ అభియాన్ మండల కోఆర్డినేటర్ శంకర్, సారపాక సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్, కాంగ్రెస్ పార్టీ లీడల్ సెల్ జిల్లా కన్వీనర్ భజన సతీష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ కన్వీనర్ మహమూద్ ఖాన్, జిల్లా కార్యదర్శి వరాల వేణు, సర్పంచులు మంద నాగరాజు, మంగమ్మ, పోతునూని సూరమ్మ, ఉప సర్పంచ కన్నెదారి రమేష్, మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరుడ్డి, పంచాయితీ కార్యదర్శి మహేష్, మాజీ మండల అధ్యక్షులు పూలపెల్లి సుధాకర్ రెడ్డి, నాయకులు ఇంగువ రమేష్, ఎడమకంటి సుధాకర్‌రెడ్డి, భజన ప్రసాద్, దునుకు రాము, ఎడమకంటి పిచ్చిరెడ్డి, తిరుపతి చంటి, కాటం వెంకట్రామిరెడ్డి, దుగ్గెంపూడి సుశాంత్‌రెడ్డి, అంగన్వాడీ టీచర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలపై ఖమ్మం కలెక్టరేట్ మహాధర్నాను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** రైతు అన్నదాతకు అండగా టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ టిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ పిలుపు మేరకు మరియు పాలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం ఇన్చార్జి కందాల ఉపేందర్ రెడ్డి పిలుపు మేరకు ఖమ్మం కలెక్టర్ కార్యాలయం ఏప్రిల్ 24న శుక్రవారం ఉదయం 9:00 నుంచి.మహా ధర్నా కార్యక్రమం జరుగుతుందని రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి, మొక్కజొన్న పంటలను తక్షణం కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేస్తూ, రైతాంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఈ మహా ధర్నా నిర్వహించబడుతుందని తిరుమలాయపాలెం మండలం లోని 40 గ్రామ పంచాయతీ గ్రామాల నుండి నాయకులు, కార్యకర్తలు, రైతాంగం, సర్పంచులు, ఉప సర్పంచులు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సొసైటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, పార్టీ సీనియర్ నాయకులు అందరూ తప్పక హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న కోరారు.

# ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలి ఆందోళన



**ప్రజాపక్షం/పాల్వంచ :** ప్రేమ పేరుతో మాయ మాటలు చెప్పి గత ఆరు సంవత్సరాలుగా ఆర్థికంగా, తీయని మాటలతో లోభరుచుకొని శారీరకంగా వాడుకొని తనను పెండ్లి చేసుకొంటానని పెండ్లి విషయం ఎత్తగానే ముఖం చాటేసిన ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు ఆందోళనకు దిగిన సంఘటన గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన ప్రకారం పట్టణ పరిధి బొల్లోరుగూడెంకు చెందిన శాన్విత అదే కాలనీకి చెందిన రావూరి శ్రీరామ్‌తో గత ఆరు సంవత్సరాల నుండి ప్రేమించుకొంటున్నారు. ఈ క్రమంలో తన మాయ మాటలతో, తీయని కబుర్లతో శాన్వితను లోబరుచుకొని శారీరకంగా వాడుకొన్నాడు. కొంత నగదును సైతం తీసుకొన్నాడు. గత కొన్ని నెలలుగా పెళ్ళి విషయం మాట్లాడగానే ముఖం చాటేస్తున్నాడు. శాన్విత కుటుంబ సభ్యులు వారి సామాజిక వర్గ పెద్దలను ఆశ్రయించారు. తమకు జరిగిన అన్యాయంపై న్యాయం చేయాలని కోరారు. దీనితో పెద్ద మనుషులు ఇరు కుటుంబాలతో పలుమార్లు పంచాయితీ నిర్వహించారు. శాన్వితను వివాహం చేసుకొంటానని శ్రీరామ్ అంగీకరించాడు. అనంతరం పెండ్లికి నిరాకరించటం, కనిపించకుండా పోవటంతో వివాదం చెలరేగింది. ఇదే విషయంపై పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 21వ, తేదీన వివాహం చేసుకొంటానని లిఖిత పూర్వకంగా అంగీకార పత్రాన్ని శ్రీరామ్ రాసిచ్చాడు. అనంతరం పెద్ద మనుషుల మాటలను లెక్క చేయకుండా, పోలీస్ స్టేషన్ సాక్షిగా మాటిచ్చి తప్పించుకొని తిరుగుతున్న శ్రీరామ్ ఇంటి ముందు శాన్విత ఆందోళనకు దిగింది. దీనితో శ్రీరామ్ ట్యాబ్లెట్స్ మింగి ఆత్మహత్య పాల్పడగా కుటుంబ సభ్యులు హుటాహుటిన పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇది సమస్యను పక్కదారి పట్టించేందుకు నాటకం ఆడుతున్నాడని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. బాధిత శాన్వితకు మద్దతుగా పలు మహిళా సంఘాల నేతలు తమ సంఘీభావం ప్రకటించారు. అన్యాయానికి గురైన శాన్వితకు న్యాయం జరిగే వరకు వెన్నంటి ఉంటామని భరోసా కల్పించారు. ఇరు వర్గాలు పోలీస్ స్టేషన్ ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకొన్నారు. ఈ విషయంపై పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ. నాగరాజు వివరణ కోరగా ఇరువురికి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని చెప్పారు.

# ప్రజలకు చేరువైన ఉచిత వైద్య శిబిరం



**ప్రజాపక్షం/కరకగూడెం :** కరకగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సూర్య స్వచ్ఛంద సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి శుక్ల పరీక్ష శిబిరంలో పాల్గొని రోగులను మండల ప్రజలు వినియోగించుకున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని, ముఖ్యంగా కంటి శుక్ల (క్యాటరాక్ట్) వంటి సమస్యలను ముందుగానే గుర్తించడం ద్వారా దృష్టి సమస్యలను నివారించవచ్చని తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించడం ఒక మంచి సేవ కార్యక్రమమని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, సర్పంచ్ పోలేబోయిన సుజాత, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య, ఎస్సై పివిఎన్. రావు, వివిధ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న తోట దగ్ధం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలం లో ప్రమాదవశాత్తు మొక్కజొన్న తోట దగ్ధమైంది. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని గువ్వలగూడెం లో గురవయ్య అనే రైతు కు చెందిన మొక్కజొన్న తోట గురువారం ప్రమాదవశాత్తు దగ్ధమైంది. స్థానికులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న నేలకొండపల్లి ఫైరింజన్ సిబ్బంది సకాలంలో చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. బాధిత రైతు దాదాపు రెండు ఎకరాలు మొక్కజొన్న తోట దగ్ధమైనట్లు పేర్కోన్నారు.

# వేసవి సెలవుల్లో పాఠశాలల పరికరాలకు భద్రత ఉంటుందా..?




**ప్రజాపక్షం/తిరుమలయపాలెం :** ప్రభుత్వం ఈనెల 24 నుంచి ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలకు వేసవి సెలవుల్ని ప్రకటించింది. ఈనెల 23న చివరి పని దినం సందర్భంగా 1నుంచి 9 తరగతులు చదువుతున్న విద్యార్థుల ఫలితాలను ప్రకటించి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి ప్రగతి పత్రాలను అందజేయాలి. జూన్ 11 వరకు వేసవి సెలవులు ఉండటంతో జూన్ 12 నుంచి కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలోనే వేసవి సెలవుల్లో బడి ఆస్తులు జాగ్రత్త అంటూ పాఠశాల విద్యా శాఖ సంచాలకులు నవీన్ నికోలస్, డిఈవోల కు తాజాగా ఆదేశాలు జారీ చేశారు. దీంతో పాఠశాలల, హెడ్మాస్టర్లు, ప్రిన్సిపాల్స్, కేజీబీవీ అధికారుల్లో గుబులు రేగు తోంది. బోధనేతర సిబ్బంది కొరతను ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో పాఠశాలల్లో ఆస్తులను కాపాడె దెలా? అని తలలు పట్టుకుంటున్నారు. వేసవి సెలవుల సందర్భంగా పాఠశాలల్లో దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో పాఠశాలల్లో విలువైన వస్తువులు, పరికరాలను కాపాడడంపై ఆందోళన చెందుతున్నారు. సర్కారు బడుల్లోని అన్ని పరికరాలు, వస్తువులు సెలవు రోజుల్లో జాగ్రత్తగా ఉండేలా ప్రదానోపాధ్యా యులు బాధ్యత వహిం చేలా చర్యలు తీసుకోవాలని నవీన్ నికోలస్ తన ఉత్తర్వులు పేర్కొన్నారు. ఏ ఏ సామగ్రిని భద్రపరచా లనేది ఆయన తన ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం. నైట్ వాచ్ మెన్ నియామ కాలు చేపట్టలేదు దీనితో ఈ విలువైన పరికరాలు సెలవుల్లో ఎంత మేరకు భద్రంగా ఉంటాయన్నది ప్రశ్నార్థకం గా మారింది. గతంలో వేసవి సెలవు లప్పుడు మధ్యాహ్నం భోజనం బియ్యం చోరీ అయిన సంఘటనలు ఉన్నాయి. కొన్ని పాఠశాలల్లో విలువైన బోధనా పరికరాలను సైతం దొంగలు ఎత్తుకెళ్లారు. పలు చోట్ల ఉన్నత పాఠశాలలు గ్రామ శివార్లలో ఉన్నాయి. ఇలాంటి చోట్ల చోరీలకు ఎక్కువ అవకాశం ఉంది. ఏ పాఠశాలల్లో సీసీ కెమెరాలు లేవు. కిటికీలు, తలుపులు బలంగా లేవు. ఇప్పటికే రెండు మూడు రోజులు వరుస సెలవులు వస్తే పాఠశాలల ఆవరణ లో అసాంఘిక కార్యకలా పాలు సాగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో బడి ఆస్తులను కాపాడడం కష్టమేనని హెడ్ మాస్టర్లు వాపోతున్నారు. ప్రతీ పాఠశాలకు రాత్రి పూట కాపలా దారులను ప్రభుత్వమే నియమించా లని హెడ్మాస్టర్లు, ఉపాధ్యా యులు కోరుతున్నారు.

# భైరవునిపల్లిలో వైభవంగా గంగమ్మ జాతర



**ప్రజాపక్షం/నేలకొండపల్లి:** మండల పరిధి లోని భైరవునిపల్లి గ్రామంలో గంగమ్మ తల్లి జాతర గురువారం సాయంత్రం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగింది. యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏటా నిర్వహించే ఈ వేడుక ఈసారి మరింత కోలాహలంగా సాగింది. గ్రామంలోని పురవీధులన్నీ భక్తుల రాకతో, ఆధ్యాత్మిక చైతన్యంతో ఉప్పొంగిపోయాయి.

### యాదవ సోదరుల సాంప్రదాయ వేషధారణ

ఒంటిపై రంగురంగుల దుస్తులు, కాళ్లకు గజ్జల లాగులు ధరించి, చేతిలో కర్రలు పట్టి వారు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డప్పు వాయిద్యాల తీన్మార్ దరువులకు అనుగుణంగా గజ్జల సవ్వడి చేస్తూ వారు ఆడుతుంటే, గ్రామ వీధులన్నీ మారుమోగిపోయాయి. ఈ ఆట పాటలను చూసేందుకు గ్రామస్థులు ప్రజలు సైతం పెద్ద ఎత్తున తరలివచ్చారు. మహిళలు కొత్త బట్టలు ధరించి, బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామంలోని పశుసంపద అంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదవ సంఘం ప్రతినిధులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఎటు చూసినా భక్తి పాటలు, డప్పు చప్పుళ్లతో గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. యువకులు, చిన్నపిల్లలు ఈ ఆటపాటల్లో ఉత్సాహంగా పాల్గొని జాతరను జయప్రదం చేశారు.

# వాసవి మాత జయంతిని రాష్ట్ర వేడుకగా గుర్తింపు

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలను అధికారికంగా రాష్ట్ర వేడుకగా నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ రేగూరి వాసవి తెలిపారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 26న రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా వేడుకలను నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కోన్నారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారి జయంతి ఉత్సవాలను ప్రతీ ఏడాది వైశాఖ శుక్ల పక్షం దశమి రోజు న ప్రభుత్వం అధికారికంగా జరపాలని జీవో జారీ చేసినట్లు తెలిపారు. జయంతి ని 26 న జిల్లా అంతటా ఘనంగా నిర్వహించాలని సూచించారు. కుంకుమ పూజలతో పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వాసవి మాతా ను గుర్తించి, అధికారికంగా నిర్వహించేందుకు జీవో తీసుకొచ్చిన సీఎం, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో ఇంటర్నెషనల్ వైస్ ప్రెసెడెంట్ రేగూరి హనుమంతరావు, జోన్ చైర్మన్ నాగుబండి శ్రీనివాసరావు, దోసపాటి శేఖర్, ఎర్రా నాగేశ్వరరావు, మాటూరు సుబ్రహ్మణ్యం, దోసపాటి కల్పన తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతులైన పూర్వ విద్యార్థులకు సన్మానం

**ప్రజాపక్షం/బూర్గంపాడు :** జెడ్పిహెచ్ఎస్ మోరంపల్లిబంజర్ పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన హసిక(979/1000), భరత్ ఠాగూర్(969/1000)ఇంటర్మీడియట్‌లో ఉత్తమ మార్కులు సాధించి పాఠశాలకు గౌరవం తీసుకొచ్చారు. పదవ తరగతిలోనే బలమైన పునాదులు ఏర్పరచుకోవడం వల్లే ఈ విజయాన్ని సాధించారని ఉపాధ్యాయులు తెలిపారు. ఈసందర్భంగా పాఠశాలలో నిర్వహించిన పిటిఎం సమావేశంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్‌రావు, ఉపాధ్యాయుల బృందం కలిసి ఈ ఇద్దరు పూర్వ విద్యార్థులను శాలువాలతో సన్మానించారు. వారు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, చదివిన పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ఇస్కాన్ టెంపుల్‌కు క్యాబినెట్ ఆమోదం

**-రఘునాథపాలెంలో ఐదు ఎకరాల కేటాయింపు**
**-ఫలించిన మంత్రి తుమ్మల కృషి**
**-ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు**







**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** ఖమ్మం నగరం ఆధ్యాత్మిక శోభను సంతరించుకోనుంది. ఇప్పటికే టిటిడి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టగా ఇప్పుడు ఖమ్మంలో ఇస్కాన్ టెంపుల్ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. గురువారం జరిగిన మంత్రి మండలి సమావేశంలో రఘునాథపాలెం గ్రామంలో ఇస్కాన్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీబాలరామకృష్ణ ఆలయ నిర్మాణానికి 4.30 ఎకరాల భూమిని కేటాయిస్తూ ఆమోదం తెలిపింది. ప్రభుత్వం నిర్ణయించిన మార్కెట్ విలువ చెల్లింపుపై ఈ భూమిని కేటాయించేందుకు నిర్ణయం తీసుకుంది. ఇస్కాన్ సొసైటీ పేరుతో ఈ భూమిని వినియోగించనున్నారు. మంత్రి మండలి ఆమోదంతో ఇస్కాన్ టెంపుల్ నిర్మాణానికి మార్గం సుగమమైంది. ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచే ప్రాజెక్టు త్వరలో నిర్మాణం చేపట్టనున్నారు. బాలరామకృష్ణ ఆలయ నిర్మాణంతో పాటు గోశాల ఏర్పాటు, అన్నదాన ఏర్పాట్లు, యోగా, ధ్యానం, సాత్విక ఆహార అలవాట్ల ద్వారా యువతను వేద జీవన విధానానికి అనుసంధానం చేయడం, పాఠశాల విద్యార్థుల కోసం భగవద్గీత బోధన, వేసవి శిబిరాలు నిర్వహించడం, మహిళా సాధికారత, సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు చేపట్టనున్నారు. బాలరామకృష్ణ ఆలయం వేద శిల్పకళా సౌందర్యాన్ని ప్రతిభింభించేలా నిర్మించనున్నారు. విశాల ప్రాంగణం, నిత్య పూజలు , భజనలు, ఉత్సవాలతో భక్తులను ఆకర్షించనుంది. ఒత్తిడిలో ఉన్న ప్రజలు మానసిక ప్రశాంతతను కోరుకునే వారికి ఇది ఆధ్యాత్మిక ఆశ్రమంగా నిలవనుంది. ఇప్పటికే ఖమ్మంలో టిటిడి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి అడుగులు పడగా ఇప్పుడు ఇస్కాన్ టెంపుల్ నిర్మాణం జరగనుండడంతో ఖమ్మం నగరం మరింత ఆధ్యాత్మిక శోభను సంతరించుకోనుంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి ఫలితంగా క్యాబినెట్ ఆమోదం తెలపడంతో నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇస్కాన్ టెంపుల్‌కు మంత్రి మండలిలో ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఖమ్మం జిల్లా ప్రజానీకం తరుపున మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్టిసి డ్రైవర్ ఆత్మహత్యాయత్నం

**-పరిస్థితి విషమం**





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మంలో ఆర్టిసి డ్రైవర్ ఆత్మహత్యాయత్నం కలకలం సృష్టించింది. ఆర్టిసి కార్మికుల సమ్మె జరుగుతున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... భద్రాచలం డిపోలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న జి. లింగారెడ్డి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గురువారం ఉదయం ఖమ్మం డిపో ఎదుట చేపట్టిన సమ్మెలో పాల్గొన్న లింగారెడ్డి మధ్యాహ్నం వరకు డిపో వద్ద ఉన్నారు. ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద గల ఆయన స్వగృహంలో సాయంత్రం సమయంలో పురుగుమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే లింగారెడ్డిని ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. గడ్డిమందు తాగినట్లు పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. కుటుంబ కలహాలు, ఆర్టిసి సమ్మెతో మనోవేదనకు గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న ఆర్టిసి కార్మికులు, నాయకులు ఆసుపత్రి వద్దకు భారీగా చేరుకున్నారు.

# ఆర్టిసి కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**-సమ్మెను విరమింపజేయండి**
**-సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**



**ప్రజాపక్షం/ అర్బన్ :** ఆర్టిసి కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ నేడొక ప్రకటనలో తెలిపారు. 2019లో ఆర్టిసి కార్మికులు 52 రోజులు సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేశారని ఇప్పుడు అవే సమస్యల పరిష్కారానికి సమ్మె చేస్తున్నారన్నారు. అప్పుడు సమ్మెకు కాంగ్రెస్ మద్దతునిచ్చి ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఆర్టిసిని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను మేము అధికారంలోకి రాగానే చేపడతామని చెప్పిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దానిని పక్కదారి పట్టించే ప్రయత్నం ఎందుకు చేస్తుందన్నారు. ప్రభుత్వ తీరు పట్ల కార్మికులు మనో వేదనకు గురై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి వచ్చారని ఇందుకు వరంగల్ జిల్లా నర్సంపేట బస్టాండ్ ఎదుట ఆర్టిసి డ్రైవర్ నిప్పంటించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడడమే ఇందుకు నిదర్శనమన్నారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఆర్టిసి కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని కోరారు. లేని పక్షంలో కార్మికులతో పాటు ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

# ఉపాధి కూలీలకు ఎండల పట్ల అవగాహన

**-పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం**



**ప్రజాపక్షం/అశ్వాపురం:** ప్రస్తుతం భానుడు నిప్పులు చెరుగుతున్న నేపథ్యంలో, పనులకు వెళ్లే ఉపాధి హామీ కూలీలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీవో ముత్యాలరావు సూచించారు. గురువారం అశ్వాపురం మండల పరిధిలోని ఎలకలగూడెం గ్రామ పంచాయితీలో ఎంపీడీవో, సర్పంచ్ కలేజి నాగమణి ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

**కూలీలకు ఓఆర్ఎస్ పంపిణీ....**

ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎండల తీవ్రత దృష్ట్యా కూలీలు మధ్యాహ్న సమయాల్లో పనులకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వడదెబ్బ బారిన పడకుండా ఉండటానికి తగినంత నీరు తాగాలని, పని ప్రదేశాల్లో ఓఆర్ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచిస్తూ, కూలీలకు వాటిని పంపిణీ చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా లభించే ప్రయోజనాలను వివరించి, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**పాఠశాల విద్యార్థులపై ప్రత్యేక దృష్టి....**

అనంతరం ఎలకలగూడెం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశానికి ఎంపీడీవో ముత్యాలరావు, సర్పంచ్ కలేటి నాగమణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వేసవి సెలవుల దృష్ట్యా విద్యార్థులు ఇంటి వద్ద ఎలా ఉండాలి. ఎండల వారి నుండి పిల్లలను ఎలా కాపాడుకోవాలి, సెలవుల్లో చదువును కొనసాగించేలా తల్లిదండ్రులు ఎలాంటి చొరవ తీసుకోవాలి వంటి అంశాలపై వారు అవగాహన కల్పించారు. పిల్లల ఆరోగ్యం, భద్రత పట్ల తల్లిదండ్రులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్రీకాంత్, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరన్న, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలి : ఎంఈఓ



**ప్రజాపక్షం/కల్లూరు:** వేసవి సెలవులను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను ఎంఈఓ నివేదిత కోరారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రుల తో సమీక్ష సమావేశం జరిగింది. వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రగతి పత్రాలను అందించి ఉత్తమ ఫలితాలను సాధించిన వారికి ఘన సన్మానం చేసి ప్రశంస పత్రాలను అందించారు. విద్యార్థులు వేసవిలో నీటి వనరుల వద్దకు వెళ్ళవద్దని వారిని పంపించవద్దని తల్లిదండ్రులకు తెలిపారు. విద్యార్థులు వేసవిలో నడవడికలను గమనిస్తూ ఉండాలని మండల విద్యాశాఖ అధికారి నివేదిత పేర్కొన్నారు. మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉపాధ్యాయులతో విద్యార్థుల తల్లిదండ్రులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ప్రధానోపాధ్యాయులు చక్రవర్తి, ఉపాధ్యాయ సిబ్బంది కొడిశాన విజయకుమార్, బత్తులపల్లి లోని ఉపాధ్యాయులు రమేష్, ముచ్చవరం లోని షేక్ చాంద్, చెన్నూరులోని మధు, ఎర్రబోయినపల్లిలో పవన్, పేరువంచలో మౌలాలి తదితర పాఠశాలల్లో విద్యార్థులతో ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

# పుస్తకాలు మనిషిని మహోన్నతునిగా తీర్చిదిద్దుతాయి : వీరబాబు



**ప్రజాపం/ కొత్తగూడెం:** పుస్తకాలు మనిషిని మహోన్నతునిగా తీర్చిదిద్దుతాయని జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ పసువులేటి వీరబాబు అన్నారు. పుస్తక దినోత్సవం సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకం మనిషి జీవితాన్ని మార్చగలిగే శక్తిగల సాధనం అన్నారు. పఠనం ద్వారా జ్ఞానం పెరుగుతుందని, సమాజంలో అవగాహన, చైతన్యం కలుగుతాయని పేర్కొన్నారు. ప్రధానంగా యువతరోజుకు కనీసం ఒకగంట పాటు పుస్తకపఠనానికి కేటాయించాలన్నారు. డిజిటల్ యుగంలో కూడా పుస్తకాల ప్రాధాన్యత ఏ మాత్రం తగ్గలేదని, గ్రంధాలయాలకు జ్ఞానానికి ఆలయాలుగా నిలుస్తున్నాయని తెలపారు. జిల్లాలోని గ్రంథాలయాలను మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, పాఠకులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించేందుకు కృషి స్తామని స్పష్టం చేశారు. గ్రంధాలయంలో చదివి ఎక్సైజ్ శాఖలో ఉద్యోగం సాధించిన పి ఉపేంద్ర రావు గ్రంధాలయానికి రూ.5 వేల విలువ గల కూలర్ అందించగా చైర్మన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంధపాలకురాలు మణి మృదుల, విద్యార్థినీ విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# చేగొమ్మ హైస్కూల్లో వేసవి సెలవులు

**-విద్యార్థులు ఇంటి బాట**



**ప్రజాపక్షం/కూసుమంచి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కూల్ ఎడ్యుకేషన్ ప్రకటించిన వేసవి సెలవులు ప్రకటనలో భాగంగా గురువారం మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు ప్రకటించిన సెలవులలో భాగంగా చేగొమ్మ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వేసవి సెలవులు అధికారికంగా ప్రకటించడంతో విద్యార్థులు ఆనందంగా ఇంటి బాట పట్టారు. ఇటీవల నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్ అనంతరం విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ చేయగా, అదే సందర్భంగా పాఠశాల యాజమాన్యం సెలవులను ప్రకటించింది. పాఠశాల ఆవరణలో ఉదయం నుంచే ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. తమ ఫలితాలు తెలుసుకున్న విద్యార్థులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపుతూ, సంతోషంగా స్నేహితులతో వీడ్కోలు చెప్పారు. కొందరు విద్యార్థులు వేసవి సెలవుల్లో గ్రామాలకు వెళ్లేందుకు, మరి కొందరు ప్రత్యేక శిక్షణలు, కోచింగ్ క్లాసులకు హాజరుకావడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు సెలవుల్లో సమయాన్నా వృథా చేయకుండా పాఠ్యాంశాల పునరావృతం చేయాలని, అలాగే ఆరోగ్యాన్ని కాపాడుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలపై శ్రద్ధ వహిస్తూ, చదువు, వినోదం మధ్య సమతుల్యత పాటించాలన్నారు. వేసవి ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటంతో ప్రభుత్వం సెలవులు ప్రకటించడం విద్యార్థులకు ఉపశమనం కలిగించిందని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. ఈ విధంగా చేగొమ్మ హైస్కూల్‌లో వేసవి సెలవుల ప్రారంభం విద్యార్థుల్లో ఆనందాన్ని నింపింది.

# రావోజితండా ప్రాథమిక పాఠశాలలో ప్రోగ్రెస్ కార్డుల పంపిణీ

**ప్రజాపక్షం/కారేపల్లి:** రావోజితండా ప్రాథమిక పాఠశాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి జయరాజ్, గ్రామ సర్పంచ్ బాలు నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రోగ్రెస్ కార్డులు స్వీకరించారు. ఈసందర్భంగా అధికారులు విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.